# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ ఆదివారం | 9 మార్చి 2025 | ■ 12 పేజీలు




8

## బాలల సంరక్షణపై ప్రత్యేక దృష్టి

మహిళలు, పిల్లల సంక్షేమానికి ప్రాధాన్యత - కలెక్టర్ కుమార్ దీపక్, ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావు



# బరితెగించిన మెడికల్ మాఫియా..!



6లో

- ఉమ్మడి జిల్లాలో మెడికల్ మాఫియా మాయాజాలం
- పల్లెలకు విస్తరించిన వ్యాపారం
- నిబంధనలకు విరుద్ధంగా విచ్చలవిడిగా మెడికల్ షాపులు..
- అర్హత లేని సిబ్బందితో నడుస్తున్న ఫార్మసీలు
- డాక్టర్ల చీటి లేకున్నా యధేచ్ఛగా వివిధ రకాల మందుల విక్రయం
- ఆర్ఎంపీ, పీఎంపీలకు ప్రైవేట్ ఆసుపత్రుల భారీ ఆఫర్లు
- మామూళ్ల మత్తులో అధికారులు
- నామమాత్రపు తనిఖీలు..

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మెడికల్ మాఫియా రోగులను రకరకాలుగా దోపిడీ చేస్తోంది. పలు ప్రైవేట్ హాస్పిటళ్ల యాజమాన్యాలు సంపాదనే ధ్యేయంగా సిండికేట్‌గా మారాయి. చిన్న, పెద్ద హాస్పిటల్ అనే తేడా లేకుండా ముందే ధరలను నిర్ణయించుకొని ఒకేరకంగా వసూలు చేస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా ఆర్ఎంపీ, పీఎంపీలకు కమీషన్లు ఇస్తూ దందా కొనసాగిస్తున్నాయి. రోగి ఆస్పత్రిలో చేరితే యాజమాన్యాలకు పండుగే అన్నట్లుగా పరిస్థితి నెలకొంది. మరోవైపు హాస్పిటల్‌కు అనుబంధంగా సొంతంగా మెడికల్ షాపులు నిర్వహిస్తూ డాక్టర్ ద్వారా నాణ్యత లేని మందులను రాయిస్తూ లాభాలను ఆర్జిస్తున్నాయి. తమకు ఎక్కువ లాభం ఉండే, నాసిరకమైన లోకల్ కనీసం ఐదు నుంచి పది రకాలు రాయాలని డాక్టర్లను యాజమాన్యాలు ఒత్తిడి చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కొంత మంది వైద్యులు ప్రత్యేకంగా సిబ్బంది నియమించుకొని మరి పల్లెల్లో మందుల విక్రయాలకు తెరతీశారు.



12

### కీచక ఉపాధ్యాయుడికి

## బుద్ధి చెప్పిన పోలీసులు

- నిర్మల్ జిల్లా నర్సాపూర్(జి) పాఠశాలలో పని చేస్తున్న ఇద్దరు ఉపాధ్యాయులు
- మనోహర్ రెడ్డిని అరెస్టు చేసిన పోలీసులు ■ పరారీలో ఉపాధ్యాయుడు మోహన్
- హెచ్ఎంతో పాటు టీచర్లు ఇద్దరిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్
- బోథ్ మండలం దన్నూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎంపైనా విచారణ
- మంచిర్యాల గిరిజన రెసిడెన్షియల్ హెచ్ఎంపై విచారణకు కలెక్టర్ ఆదేశం..

విద్యార్థినిలతో అసభ్యంగా ప్రవర్తించిన కీచక ఉపాధాయ్యుడు అరెస్టయిన ఘటన నిర్మల్ జిల్లా నర్సాపూర్(జి)లో చోటు చేసుకుంది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న గణిత ఉపాధ్యాయుడు మనోహర్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. మరో ఉపాధ్యాయుడు మోహన్ రావు పరారీలో ఉండగా.. గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. బోథ్ మండలం దన్నూరు ప్రభుత్వ ఉన్న పాఠశాల హెచ్ఎంపై ఎంఈఓ విచారణ చేపట్టారు. మంచిర్యాల జిల్లా గిరిజన రెసిడెన్షియల్ పాఠశాల హెచ్ఎంపై వచ్చిన లైగింక వేధింపులపై కలెక్టర్ ఆదేశాల మేరకు విచారణ చేపట్టారు.

### ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ

## సందేహాల నివృత్తి

ఆదిలాబాద్‌లో అనుమతి లేని లే అవుట్ల క్రమబద్ధీకరణ (ఎల్ఆర్ఎస్) దరఖాస్తులను పరిష్కరించేందుకు జిల్లాలో ప్రత్యేక చర్యలు చేపట్టేందుకు హెల్ప్ డెస్క్(సహాయ కేంద్రాన్ని) ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా శనివారం తెలిపారు. ఎల్ఆర్ఎస్ లే అవుట్ క్రమబద్ధీకరణపై ఏమైనా సందేహాలు ఉంటే కలెక్టరేట్‌లో హెల్ప్ డెస్క్ మొబైల్ నెంబర్ 8309959444కు ఫోన్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు.



## అతివల సంబురం



- అసమానతలు తొలగాలి..
- ఆడ పిల్లలనూ చదివించాలి
- అన్ని రంగాల్లో రాణిస్తేనే సాధికారత
- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు
- ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి..
- పాల్గొన్న అధికారులు, నాయకులు
- వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలకు సన్మానం
- ఉమ్మడి జిల్లాలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

- వివరాలు లోపలి పేజీల్లో

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.. మహిళలు కేక్‌కట్ చేసి సందడి చేశారు. ఆదిలాబాద్ పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో, జిల్లా న్యాయస్థానం ఆవరణలో వేడుకలు నిర్వహించారు. వేడుకల్లో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి సౌజన్య హాజరయ్యారు. ఆదిలాబాద్, ఉట్నూర్‌లో వెడ్మ ఫౌడేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ.. అసమానతలు రూపుమాపి, ఆడ పిల్లలను మగవారితో సమానంగా చదివించి సమాన అవకాశాలు కల్పించినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుంద న్నారు. ఉత్తమ సేవలందించిన వారికి సన్మానం చేశారు.

# మహిళల అభివృద్ధే సమాజాభివృద్ధి

- సత్తా చాటుతున్న మహిళా లోకం
- కుటుంబాన్ని తీర్చిదిద్దడం నుండి దేశాన్ని పాలించే వరకు మహిళల పాత్ర కీలకమైనది
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల, మార్చి 8 (ప్రభాత సమాచారం)**
కుటుంబాన్ని తీర్చిదిద్దడం నుండి దేశాన్ని పాలించే వరకు అన్ని రంగాలలో మహిళల పాత్ర కీలకమైనదని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో డి.సి.పి. భాస్కర్, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేం సాగర్ రావు, జిల్లా సంక్షేమశాఖ అధికారి రౌఫ్ఖాన్లతో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలు సామాజికంగా ఎంతో తోడ్పాటు అందిస్తున్నారని, దేశం ప్రథమ పౌరురాలి స్థానంతో పాటు ముఖ్యమంత్రులు, మంత్రులు, ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్., ఆర్మీ, నేవి, ఎయిర్ఫోర్స్, శాస్త్రవేత్తలుగా అన్ని రంగాలలో రాణిస్తున్నారని, ప్రతి రంగంలో వారి ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న మహిళలు సాధిస్తున్న విజయాలకు గుర్తించినిచ్చి మరింత ప్రోత్సాహించాలని అన్నారు. లింగ బేధం లేకుండా అబ్బాయిలను, అమ్మాయిలను ఒకేలా చూస్తూ సమాన అవకాశాలు కల్పించాలని, తద్వారా మహిళలు ఎదగడానికి ఎక్కువ అవకాశాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఓర్పు, సహనంతో కుటుంబాన్ని తీర్చిదిద్దడంతో పాటు సంస్కారం కలిగిన భావితరాలను అందించడంలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని అన్నారు. మహిళలకు ఆత్మస్థైర్యమే గొప్ప ఆయుధమని, మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక భద్రతా చర్యలు చేపడుతుందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా రాజకీయంగా, సామాజికంగా, సాంస్కృతికంగా అభివృద్ధి చెందినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రభుత్వం మహిళల సంక్షేమానికి కృషి చేస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందే దిశగా ప్రోత్సహిస్తుందని, అన్ని రంగాలలో మహిళలకు ప్రాధాన్యత ఇస్తుందని, ఆర్థిక స్వావలంబన పొందడంలో అనేక అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన మహిళా అధికారులు, ఉద్యోగులను ప్రశంసా పత్రాలు, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా చిన్నారులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.









## హాలో పద్మశాలి.. చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ



**జన్నారం, మార్చి 8 (ప్రభాత సమాచారం)**
హైదరాబాదులో నిర్వహించే అఖిలభారత పద్మశాలి 17వ జాతీయ మహాసభలు, ఎనిమిదవ రాష్ట్ర మహాసభలకు సంబంధించిన పోస్టర్లను శనివారం మండల కేంద్రంలో పద్మశాలి సంఘ నాయకులు ఆవిష్కరించారు. సందర్భంగా పద్మశాలి సంఘం జన్నారం మండల అధ్యక్షుడు చెట్పల్లి గంగయ్య మాట్లాడుతూ, పద్మశాలీలంతా ఐక్యంగా ఉండి పోరాటం చేస్తేనే తమ హక్కులను సాధించుకోవద్దన్నారు. సభను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు సత్యం, సత్యనారాయణ, శ్రీనివాస్, నరేష్, మహేష్, బాలయ్య, గోనే వెంకటేష్, చాట్ల తిరుపతి, చాట్ల మల్లేష్, ఒడ్డేపెల్లి లింగన్న, చెటుపల్లి లచ్చన్న, మచ్చ శ్రీను, కట్కం కోటేష్, దామనపల్లి రాజన్న రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏకే ఫౌండేషన్ చేయూత

**మంచిర్యాల, మార్చి 8 (ప్రభాత సమాచారం)**
ఏకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని చేయూతనందించింది. రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని మంచిర్యాలలోని హైటెక్ సిటీ కాలనీలోని జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలకు శనివారం 10 కుండలను అందించారు. ఏకే ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.




## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



**జన్నారం, మార్చి 8 (ప్రభాత సమాచారం)**
మహిళలు స్వశక్తితో ఎదిగి ఇతర మహిళలకు ఆదర్శంగా నిలిస్తేనే సమాజంలోమంచి గుర్తింపు లభిస్తుందని జన్నారం మండలం తిమ్మాపూర్ గ్రామ స్పెషల్ ఆఫీసర్, మండల వ్యవసాయ శాఖ అధికారి సంగీత, ఎంపీడీవో ఉమర్ షరీఫ్ అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా మండలములోని, తిమ్మాపూర్ గ్రామపంచాయతీలో ఫోన్కాల్ మేజర్ గ్రామపంచాయతీలో వేరువేరుగా మహిళా దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. మహిళా దినోత్సవం సందర్భంగా గ్రామంలోని అంగన్వాడీలకు, ఆశా, ఐకేపీ మహిళలను శాలువాతో సత్కరించారు. మహిళలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలన్నారు. గ్రామపంచాయతీలో మాజీ ఎంపీటీసీ రియాజుద్దీన్ ఆధ్వర్యంలో మహిళలను సత్కరించారు. బిజెపి మండల మాజీ అధ్యక్షుడు గోలి చందు, పారిశుధ్య కార్మికులను సన్మానించారు. గ్రామ పంచాయతీలలో ప్రభుత్వ కార్యాలయాల్లో మహిళా దినోత్సవాలను ఘనంగా నిర్వహించుకొని మిఠాయిలు పంచుకున్నారు. కార్యక్రమంలో ఆర్ఐ గంగరాజు, తిమ్మాపూర్ గ్రామ కార్యదర్శి లావణ్య, వివిధ గ్రామాలకు చెందిన మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆక్రమణల తొలగింపు



**బెల్లంపల్లి, మార్చి 8 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి పట్టణంలో ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న అక్రమ నిర్మాణాలను వ్యాపార దుకాణాల సముదాయాలు ముందు బాగంలోని ఉన్న స్థలాల కబ్జాలను తొలగించే ప్రక్రియను మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస రావు ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది శనివారం చేపట్టారు. మున్సిపల్ నిబంధనల ప్రకారం మున్సిపల్ నాలాకు వెనకవైపుననే వ్యాపారాలు నిర్వహించు కోవాలని దుకాణ సముదాయాలకు ముందు భాగాన ఉన్న స్థలాలలో వ్యాపారులు ఆక్రమించుకోవడంతో ట్రాఫిక్‌కు సమస్యలు తలెత్తుతున్నాయనే విషయంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆక్రమణలను తొలగిస్తున్నట్లు తెలిపారు. బెల్లంపల్లి కాంటా చౌరస్తా నుండి పాత బస్టాండ్ వరకు ఉన్నటు వంటి రోడ్డుకు వేరు ప్రక్కల ఇరు ప్రక్కల ఇరువైపులా ఆక్రమణలను తొలగించే ప్రక్రియ చేపట్టడంతో వ్యాపారులు నిరసన వ్యక్తం చేశారు. నిబంధనల మేరకే ఆక్రమణల తొలగింపు ప్రక్రియ చేపట్టడం జరిగిందని మున్సిపల్ అధికారులు వెల్లడించారు. ఆక్రమణల తొలగింపు ఆక్రమణల తొలగింపు ప్రక్రియ సజావుగా సాగేందుకు పోలీసు బందోబస్తు మధ్య కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నిషేధానికి సహకరించాలి

**సారంగాపూర్, మార్చి 8 (ప్రభాత సమాచారం)**
ప్లాస్టిక్ నిషేధానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని డీపీఓ శ్రీనివాస్ అన్నారు.శనివారం మండలంలోని చించోలి(బి) గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన సదస్సు నిర్వహించారు. మహిళా దినోత్సవం సందర్భంగా డ్వాక్రా మహిళల సంఘుల సహకారంతో స్టీల్ బ్యాంక్ ను ఏర్పాటు చేసి ప్రారంభించారు.ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను నివారించారు. గ్రామాల్లో ఎచిన్న ఫ్యాంక్షన్ చేసుకున్న ప్లాటిన్ గ్లాసులు, ప్లెట్స్ బ్యాగులు వంటివి వాడకుండా.. గ్రామంలోని స్టీల్ బ్యాంక్ ను సద్వినియోగం చేసికొని ప్లాస్టిక్‌ని నిషేధించాలని సూచించారు. ముందుగా గ్రామంలోని పంచాయతీ మహిళా కార్మికులను,అంగన్ వాడి టీచర్లను, మహిళా సంఘాల సభ్యులను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ అజీజ్ ఖాన్ మహిళా సంఘా సభ్యులు గ్రామస్థులు రమేష్, శంకర్ అంగన్వాడీ కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.



## మహిళా నారీ శక్తి సభకు తరలిన మహిళలు

**జన్నారం, మార్చి 8 (ప్రభాత సమాచారం)**
సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే మహిళా దినోత్సవ కార్యక్రమానికి జన్నారం మండల ఐకేపీ మహిళలు శనివారం భారీగా తరలి వెళ్లారు. జన్నారం మండల ఏపీఎం బుచ్చన్న మాట్లాడుతూ.. ఈ సభకు సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మహిళా నారీ శక్తిపై మాట్లాడతారన్నారు. ఈ సదస్సుకు వసుంధర మహిళ మండల సమైక్య సంఘం సభ్యులు అధిక సంఖ్యలో తరలివెల్లి విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఐకెపి మహిళలు వసుంధర గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్ఎస్ఎస్ క్యాంపులో ఆర్జీయూకేటి విద్యార్థులు



**ముథోల్, మార్చి 8 (ప్రభాత సమాచారం)**
ఆర్జీయూకేటీలో ఎన్ఎస్ఎస్ సెల్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు మార్చి 8 నుండి 10వ తేదీ వరకు ఎన్ఎస్ఎస్ క్యాంపును ముథోల్ మండలం విఠోలి గ్రామంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ గోవర్ధన్ ఆదేశాల మేరకు నిర్వహించడం జరుగుతుందని అసోసియేటెడ్ డీన్ డాక్టర్ విఠల్ చెప్పారు. క్యాంపు మొదటి రోజులో భాగంగా విట్టోలి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఎంఈఓ రమణారెడ్డి, హెచ్ఎం రమేష్, పంచాయతీ సెక్రెటరీ అనూష సమక్షంలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ రమణారెడ్డి మాట్లాడుతూ ఎన్ఎస్-ఎస్ ద్వారా విద్యార్థులు గ్రామాలను దత్తత తీసుకొని గ్రామాల్లో ప్రజలను చైతన్య పరచడం, వివిధ అంశాలపై అవగాహన కల్పించడం గొప్ప కార్యక్రమం అని తెలిపారు. గ్రామాల్లో చైతన్యం పెరుగుతేనే దేశంలో ఆర్థిక, సామాజిక సాంస్కృతికపరమైన అంశాల్లో ముందడుగు ఉంటుందని తెలిపారు. పంచాయతీ సెక్రెటరీ అనూష మాట్లాడుతూ విట్టోలి గ్రామాన్ని దత్తత తీసుకొని క్యాంపు నిర్వహించడం ఎంతో అభినందించదగిన విషయమని పేర్కొన్నారు. విద్యతోపాటు సామాజిక సేవ చేయటం విద్యార్థుల్లో ఒక భాగమై ఉండాలని కోరారు. మూడు రోజుల కార్యక్రమంలో వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కో-ఆర్డినేటర్ డాక్టర్ రాకేష్ రెడ్డి తెలిపారు. విట్టోలితోపాటు విటోలి తండాలో కూడా క్యాంపు నిర్వహించనునట్లు తెలిపారు. ఈ క్యాంపుకి సహకరించిన ఓఎస్డి ప్రొఫెసర్ మురళీధర్షన్, ఏవో రణధీర్ సాగిలకు కృత్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ విజయ కుమార్, డాక్టర్ శ్రవణ్ కుమార్, డాక్టర్ రమాదేవి, డాక్టర్ లకుమాదేవి, అంగన్వాడీ టీచర్ వనిత, మాజీ సర్పంచ్ సత్య గౌడ్, గ్రామ యువ నాయకులు నగేష్ పటేల్, సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.



## ఆర్టీసీ డిపోలో అంతర్జాతీయ
## మహిళ దినోత్సవం

**ఆసిఫాబాద్, మార్చి 8 (ప్రభాత సమాచారం)**
ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపోలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జూనియర్ సివిల్ జడ్జి అనంతలక్ష్మి హాజరై మాట్లాడారు మహిళలకు విద్య తోనే మంచి గుర్తింపు లభిస్తుందని, మహిళలు, పురుషులతో సమానంగా అన్ని రంగాలలో రాణించాలన్నారు. మహిళల ప్రాధాన్యతను వివరించారు. ఆడపిల్లలను ఉన్నత చదువులను చదివించాలని అన్నారు. ఈ పోటీ ప్రపంచంలో పురుషులతో సమానంగా మహిళలు రాణిస్తున్నారని అన్నారు,ముందుగా ఆర్టీసీ డీఏం విశ్వనాథ్ డిపోలో అత్యధిక ఇపికె తీసుకువచ్చిన మహిళా ఉద్యోగులను శాలువాతో ఘనంగా సన్మనించారు,అనంతరం కేక్‌కట్ చేసి, స్వీట్స్ పంచారు. మహిళా దినోత్సవం పురస్కరించుకొని పలు ఆటలు పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారందరికీ బహుమతులు ప్రధానం చేశారు. వివిధ రూట్‌లలో ప్రయాణించే మహిళ ప్రయాణికులకు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ కళాశాల ప్రిన్సిపాల్ శారద, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ముథోల్‌లో ఘనంగా
## మహిళా దినోత్సవ వేడుకలు



**ముథోల్, మార్చి 8 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రమైన ముథోల్‌లోని శిశు మందిర్, రబీంద్ర ఉన్నత పాఠశాల, అక్షరతో పాటు ముథోల్ గ్రామ పంచాయతీ, పోలీస్ స్టేషన్, మండలంలోని ఫ్యూచర్ కాన్సెప్ట్ స్కూల్, భాష్యం, శ్రీవిద్యాతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులకు పోలీస్ స్టేషన్‌లో డబ్యుపిసిలకు, ముథోల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో మహిళ పారిశుధ్య కార్మికులకు, ఎపిఓ శిరీషారెడ్డికి, ఆశావర్కర్లుకు ఎఎన్ఎంలను సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ శివకుమార్ మాట్లాడుతూ స్త్రీ సృష్టికి మూలమని,స్త్రీ లేకపోతే జననం లేదన్నారు. ప్రతి ఒక్కరు మహిళలను గౌరవించాలని, అది మన సంప్రదాయం అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ మల్లేష్, ఎస్ఐ సంజీవ్, ఈఓ అన్వర్, కరెస్పాండెంట్ రాజేందర్ ప్రిన్సిపాల్ సాయినాథ్, ప్రవీణ్, మాధవ్‌రావు, సుభాష్, సారథి రాజు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వెంకన్న ఆలయంలో యజ్ఞం

**మామడ, మార్చి 8 (ప్రభాత సమాచారం)**
మండలంలోని పొన్కల్ శ్రీ లక్ష్మీ వెంకటే శ్వర స్వామి దేవాలయంలో శనివారం యజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. రాజగోపురం ప్రతిష్టాపన మహోత్సవంలో భాగంగా సుదర్శన చక్రం, రాజగోపాల కలశములకు క్షీరా భిషేకం, తదితర వంటి ప్రత్యేక పూజలు చేశారు. అగ్ని ప్రతిష్ట చేసి ఆలయం, యాగశాల చుట్టూ ప్రదక్షిణాలు చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు విజయ సారథి, రామచంద్రచార్యులు వేద పండితులు కన్నయ్య, ఆలయ, వీడిసి సభ్యులు పాల్గొన్నారు.

## మహిళల పాత్ర వెలకట్టలేనిది



**మంచిర్యాల, మార్చి 8 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు నివాసం వద్ద మహిళలను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ సమాజంలో మహిళల పాత్ర వెలకట్టలేనిది అన్నారు. తమదైన పాత్ర పోషిస్తూ అన్ని రంగాల్లో మహిళలు అత్యంత క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. పురుషులతో సమానంగా స్వయం శక్తితో ముందుకు సాగుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళ స్వయం సహాయక సంఘాలకు ఆర్థిక పురోభివృద్ధికి పాటుపడుతుందని తెలిపారు. వడ్డీ లేని రుణాలను కల్పించి వారికి వెన్నుదన్నుగా ప్రభుత్వం ఉందన్నారు. ఓర్పు, సహనంతో కుటుంబాన్ని తీర్చిదిద్దడంతో పాటు సంస్కారం కలిగిన భావితరాలను అందించడంలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు పాల్గొన్నారు.

## ఆదర్శం మహిళా పోలీసులు

**కోటపల్లి, మార్చి 8 (ప్రభాత సమాచారం)**
రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జిల్లా చెన్నూర్ రూరల్ సర్కిల్‌లో విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుళ్లు అందరికి ఆదర్శమని చెన్నూర్ రూరల్ సీఐ సుధాకర్ అన్నారు. కోటపల్లి పోలీస్ స్టేషన్‌లోని చెన్నూర్ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో శనివారం సీఐ సుధాకర్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. మహిళా కానిస్టేబుల్స్ మౌనిక, మయూరి, దీక్షిత, రాజేశ్వరిని సన్మానించి బహుమతులను అందచేశారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన కోటపల్లి, నీల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలో సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుళ్లను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ ఉన్నత లక్ష్యం తో ముందుకు సాగి మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోటపల్లి, నీల్వాయి ఎస్సైలు రాజేందర్, శ్యామ్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ



**కౌటాల, మార్చి 8 (ప్రభాత సమాచారం)**
అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సిద్ధార్థ హెచ్‌పీ గ్యాస్ డీలర్ దుర్గం జానకిరామ్ శనివారం ప్లేటు, గ్లాసులు పంపిణీ చేశారు. పాఠశాలలోని 90 మంది విద్యార్థులకు ప్రతి ఒక్కరికి స్టీల్ గ్లాసు, స్టీల్ ప్లేటు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఈవో గావిడే హనుమంతు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడానికి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలకు ప్రోత్సహించడానికి హెచ్‌పీ గ్యాస్ డీలర్ చేసిన సహాయం ప్రశంసనీయమన్నారు. ప్రతి విద్యార్థి ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యనుభ్యసించాలని సూచించారు. ఉపాధ్యాయులు ఎంతో విద్యను అభ్యసించి కాంపిటీషన్‌లో గెలుపొంది ఉపాధ్యాయులుగా వచ్చారని తెలిపారు. ప్రైవేట్ తో పోల్చుకుంటే అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నారని, ప్రతి విద్యార్థి చదువులో రాణించి ఉన్నత శిఖరాలకు చేరాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం గణపతి, సీఆర్పీ దేవన్న పాల్గొన్నారు.

## హైదరాబాద్‌కు నిర్మల్
## గ్రామీణ అభివృద్ధి శాఖ బృందం

**నిర్మల్, మార్చి 8 (ప్రభాత సమాచారం)**
హైదరాబాద్‌లో నిర్వహించే మహిళా దినోత్సవం కార్యక్రమంలో పాల్గొనేందుకు, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు వారి సిబ్బందితో కలిసి బయలు దేరారు. ఆ శాఖకు లభించిన అవార్డు అందుకోవడానికి శనివారం గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు సిబ్బందితో కూడిన బృందం నిర్మల్ నుంచి హైదరాబాదుకు బస్సులో బయలు దేరింది. నేడు జరగబోయే కార్యక్రమంలో 'షి ఇన్స్ పైర్' ఆరవ ఎడిషన్ అవార్డుల్లో భాగంగా హైబిజ్ అవార్డును అందుకోనున్నారు. హైదరాబాద్ వెళ్లిన వారిలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి విజయలక్ష్మి, ఇతర అధికారులు, ఎస్‌హెచ్‌జి మహిళలు తదితరులున్నారు.




# సాగు నీటి కోసం రోడ్డెక్కిన రైతులు



**దండేపల్లి, మార్చి 8 (ప్రభాత సమాచారం)**
చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించి ఆదుకోవాలని కోరుతూ మండలంలోని నాగ సముద్రం మూల మలుపు వద్ద శనివారం రైతాంగం రోడ్డె క్కారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ పంటలు చేతి కొచ్చే దశలో అధికారులు, ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురిచేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సకాలంలో సాగునీరు ఇవ్వకుంటే ఇవ్వకుంటే పురుగుల మందు తాగు తామని హెచ్చరించారు. ఇప్పటికే 5 తడులు ఇచ్చారని, తమకు మాకు చేరింది ఒక్క తడేనని, దీంతో పంటలు ఎండి పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రూ.లక్షల పెట్టుబడి పెడితే తిరిగి వచ్చే పరిస్థితి లేదన్నారు. నీళ్లు ఇస్తామని చెప్పి అధికారులు పంటలు చేతికి వచ్చే దశలు చేతులెత్తేసారని వాపోయారు. ఎస్సై త హసీనుద్దీన్ ఘటనస్థలానికి చేరుకొని నీటిపారుదల శాఖ అధికారులు, రైతులతో మాట్లాడించడంతో ఆందోళన విరమించారు.



# విద్యార్థుల జీవితంలో
# అన్యువల్ డే మరిచిపోలేని రోజు

**మహాత్మ జ్యోతిబాపూలే బాలుర ఉన్నత పాఠశాల ఫేర్ వెల్ డే, అన్యువల్ డేలో కలెక్టర్ కుమార్ దీపక్**





**మంచిర్యాల, మార్చి 8 (ప్రభాత సమాచారం)**
ఫేర్ వెల్ డే, అన్యువల్ డేలు విద్యార్థుల జీవితంలో మరిచిపోలేని రోజు అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేటలో గల మహాత్మ జ్యోతిబాపూలే బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఫేర్ వెల్ డే, అన్యువల్ డే కార్యక్రమానికి డి.సి.ఓ. శ్రీధర్, హాజీపూర్ మండల తహసిల్దార్ శ్రీనివాస్ రావు దేశ్ పాండేలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితంలో ఫేర్ వెల్ డే, అన్యువల్ డే మరిచిపోలేని రోజు అని అన్నారు. పాఠశాలలో విద్య అభ్యసించేందుకు ప్రవేశించే విద్యార్థి 10 సంవత్సరాలలో ఎక్కువ కాలం పాఠశాలలోని గడుపుతాడని, పాఠశాల విద్య పూర్తి చేసుకుని ఉన్నత విద్య దిశగా అడుగులు వేస్తాడని, అనంతరం సమాజంలోకి వస్తాడని అన్నారు. తాను కూడా స్వయంగా నవోదయ పాఠశాలలో 6వ తరగతి నుండి 12వ తరగతి వరకు విద్య అభ్యసించానని, అనంతరం ఐ.ఐ.టి. లో ప్రవేశించి 3200 ర్యాంక్ సాధించానని అన్నారు. ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు, సీనియర్లు తన జీవితంలో ఎంతో నేర్పించారని, పాఠశాల విద్య ప్రతి విద్యార్థికి స్వేచ్ఛ, క్రమశిక్షణ, కష్టపడే తత్వం, స్నేహం నేర్పిస్తుందని తెలిపారు. పాఠశాల విద్యా వ్యవస్థ విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దే విధంగా రూపొందించబడిందని, ధనికులైన, పేదలైన పాఠశాలలో అందరిని ఒకే విధంగా చూడడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థి దశలో ప్రతి ఒక్కరు ఏకాగ్రతతో విద్యను అభ్యసించాలని, సమయాన్ని వృధా చేయకుండా ఉన్నత స్థాయికి ఎదిగేలా పట్టుదలతో కృషి చేయాలని అన్నారు. విద్యతో పాటు సామాజిక కార్యక్రమాలు, క్రీడలలో రాణించాలని, ఎదురయ్యే అన్ని రకాల సమస్యలను అధిగమిస్తూ ముందుకు సాగాలని అన్నారు. ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కోసం డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచిందని, నూతన మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలు ఎంచుకొని సాధించే దిశగా కృషి చేయాలని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థులతో కలిసి రాత్రి భోజనం చేశారు.

---

### ఎద్దు దాడి ఘటనలో వృద్ధుడి మృతి
### అంత్యక్రియలకు
# వెడ్మ ఫౌండేషన్ చేయూత



**ఉట్నూర్, మార్చి 8 (ప్రభాత సమాచారం)**
మండలంలోని శ్యాంపూర్ గ్రామానికి చెందిన మక్కల సాయిలు(70)ను శనివారం ఉదయం పూట ఎద్దు పొడిచింది. దీంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న వెడ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ తీవ్రంగా చలించిపోయారు. మానవతా దృక్పథంతో స్పందించి సాయిలు అంత్యక్రియలకు వెడ్మ ఫౌండేషన్ తరుపున సాయిలు కుటుంబ సభ్యులకు 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.ఆయన మృతి పట్ల తీవ్ర సంతాపం ప్రకటించారు.ఈ కార్యక్రమంలో వెడ్మ ఫౌండేషన్ సభ్యులు మెస్రం నగేష్, కనక సుధాకర్, కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ఆత్రం రాహుల్ ,ఉపాధ్యక్షుడు అరికిల్ల పరమేశ్వర్,మాజీ సర్పంచ్ జగదీష్ పాల్గొన్నారు.

# మహిళలు వ్యాపార రంగంలో రాణించాలి

### ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు




**కాగజ్‌నగర్, మార్చి 8 (ప్రభాత సమాచారం)**
కాగజ్‌నగర్ పట్టణంలోని సర్ సిల్క్ ప్రాంతంలో గల రామ కృష్ణ వివేకానంద సెంటర్‌లో జాగృతి మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదిగి, నలుగురికి ఉపాధి కల్పించే స్థితిలో ఉండాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ గ్యారంటీ ప్రోగ్రాం ముద్ర లోన్లు, స్వయం సహాయక గ్రూపులకు స్త్రీ నిధి రుణాలు ఇస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకుని వ్యాపారవేత్తలుగా ఎదగాలని అన్నారు. 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లుకు పార్లమెంటు ఆమోదం తెలిపిందని, వచ్చే శాసనసభ, పార్లమెంట్ ఎన్నికల్లో 33 శాతం నియోజకవర్గాలను మహిళలకు కేటాయిస్తారని తెలిపారు. సమాజంలో మహిళలను చిన్న చూపు చూసే ధోరణి విడనాడాలని పిలుపునిచ్చారు. ఈ మహిళా దినోత్సవ వేడుకలో ఎస్ఐ సుధాకర్, డా.సునీత, డా.అశ్విని, మహేష్ సర్కార్, భజరంగ్ సోనీ, ప్రశాంత్ సర్కార్, సంతోష్ ఠాకూర్, సుమిత్ గుప్తా, కౌశిక్ భట్టాచార్య, నీతు సర్కార్, గీతా ఝువర్ తదితరులు పాల్గొన్నారు.



### జనసేన పార్టీ ఆధ్వర్యంలో
### మహిళా దినోత్సవ వేడుకలు

**మందమర్రి, మార్చి 8 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా మందమర్రి మార్కెట్‌లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో శనివారం మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా ఇన్‌ఛార్జ్ నాయకుడు, మంథని నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ మాయ రమేష్ సమక్షంలో మహిళలు కేక్ కోసి అందరికీ పంపిణీ చేశారు. అనంతరం మహిళలకు మాయ రమేష్ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారన్నారు.

# పగలంతా ఉక్కపోత రాత్రి గజగజ



**మంచిర్యాల, మార్చి 8 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లాలో వాతావరణంలో విభిన్న మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఉదయం, రాత్రి వేళల్లో చలి వణికిస్తుండగా, పగలంతా ఎండతీవ్రతకు భగభగమండుతున్నది. ఉదయం 11 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతుండగా, మిట్ట మధ్యాహ్నం 35 నుంచి 38 వరకు గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉదయం ఏడింటి దాక పొగమంచు తొలగడం లేదు. రాత్రి పదింటి వరకే చలి తీవ్రత పెరుగుతున్నది. ఇక ఇటు చలికి.. అటు ఉక్కపోతకు ప్రజలు సతమతమవుతున్నారు. వ్యాధులబారిన పడుతున్నారు.

## పీఆర్టీయూ ఆధ్వర్యంలో..

**కాగజ్‌నగర్, మార్చి 8 (ప్రభాత సమాచారం)**
పట్టణంలోని రిటైర్డ్ ఉద్యోగ సంఘం భవనంలో పీఆర్టీయూ ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ కొత్తపల్లి అనిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీఆర్టీయూ నాయకులు మాట్లాడుతూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న డా. అనితకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. అనంతరం సంఘం నాయకులు, ఉపాధ్యాయులు డా.కొత్తపల్లి అనితను శాలువాతో సన్మానించడం జరిగింది.



---

# తరాలు మారిన తలరాతలు మారలేదు

**ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర నాయకుడు శ్రీనివాస్**

**వేమనపల్లి, మార్చి 8 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వాలు మారినా ఆదివాసీల బతుకు మారడం లేదని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర నాయకుడు శ్రీనివాస్ అన్నారు. వేమనపల్లి మండలంలోని బొమ్మన గ్రామంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశం ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అటవీ ఉత్పత్తుల పైన ఆదివాసులకు ఎలాంటి హక్కులు లేకుండా చట్టాలను నీరు గారుస్తూ అటవీ సంరక్షణ చట్టం పేరుతో లక్షరాది ఎకరాల అడవిని కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతూ తరతరాలుగా అడవిపైన అటవి భూముల పైన ఆధారపడి జీవిస్తున్న ఆదివాసులను బలవంతంగా వెల్లగొట్టే కుట్రలు చేస్తుందన్నారు. వ్యవసాయం తర్వాత అతిపెద్ద ఆదాయ వనరుగా ఉన్నటు వంటి తునికాకు సేకరణకు సంబంధించి ఇప్పటి వరకు టెండర్లను కూడా పిలవకపోవడం ప్రూనింగ్ (కొమ్మకొ ట్టడం) వంటి పనులు చేపట్టడం లేదంటే ఈ కేంద్ర బిజెపి ప్రభుత్వం పేదల పట్ల ఏవిధంగా ఉందో అర్థమవుతుంద న్నారు మారుమూల గ్రామాలకు రోడ్లు వేయ డానికి అటవీ అనుమతులు ఇవ్వకపోవడంతో ఆదివాసిలు కనీస అవసరాలు తీర్చుకునేందుకు కూడా నానా అవస్థలు పడుతున్నారు. 2017-18 సంవత్సరంలో పోడు భూముల పోరాటంలో పాల్గొన్న పోడు రైతుల పైన ఆ పోరాటానికి నాయకత్వం వహించిన సంఘ నాయకులపైన అటవీశాఖ అధికారులు కేసు నమోదు చేయడం ఏ మాత్రం కూడా సమంజసం కాదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు ఆదివా సులకు ఇచ్చిన హామీని అమలు చేయకపోగా ఇచ్చిన హా మీని మరిచి ఆదివాసులను అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆది వాసీల అభివృద్ధి కోసం ఎలాంటి కృషి చేయడం లేదు. అటవి పట్టాలన్న భూములకు బ్యాంకు రుణాలు ఇవ్వాలి. బోర్ వెల్ వేసుకునేందుకు అటవీశాఖ అధికారులు ఆంక్షలు విధించకుండా అనుమతులు ఇవ్వాలన్నారు. మంచిర్యా ల జిల్లాలో గతంలో పోడు గ్రామా లలో కొన్ని ప్రాంతాలలో కమిటీలు వేయలేదన్నారు. గ్రామాలలో ఈ మధ్యకాలంలో పోరాటాల ఫలితంగా అటవీ హక్కుల గ్రామ కమిటీలు వేశారు కానీ వారు సాగు చేసుకునే భూములను సర్వే చేయలేదు కాబట్టి ఎఫ్ ఆర్ సి కమిటీలు వేసిన ప్రతి గ్రామంలో పోడు భూముల సర్వే చేసి రైతులందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని ఎడల భవిష్య త్తులో ఉద్యమాలు చేస్తామన్నారు.

- వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలకు సన్మానం
- ఆదిలాబాద్ జిల్లాలో కోర్టు, ఆర్టీసీలో వేడుకలు
- పెద్దఎత్తున హాజరైన ఉద్యోగులు, మహిళలు..
- అన్నిరంగాల్లో రాణించాలని వక్తల పిలుపు
- ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో వేడుకలు
- ఆనందోత్సవాల మధ్య ఆటల పోటీలు..

# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు





**ఆదిలాబాద్, మార్చి 8 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని కొమరం భీం కాలనిలో జరిగిన అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకల్లో ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. పోటీ ప్రపంచంలో పురుషులకంటే ఎక్కువ మహిళలదే పై చేయి ఉందని, మహిళలను అన్ని రంగాల్లో అగ్రగ్రామీగా నీలపెందుకు ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంఘాల నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ పోలీసు పాత్ర కీలకం
### మంచిర్యాల డీసీపీ భాస్కర్

**మంచిర్యాల, మార్చి 8 (ప్రభాత సమాచారం)**
పోలీసు శాఖలో మహిళా పోలీసు పాత్ర కీలకమని మంచిర్యాల డీసీపీ భాస్కర్ అన్నారు మంచిర్యాల డీసీపీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ మహిళ అధికారులను, కానిస్టేబుళ్లను సన్మానించారు. అనంతరం కేక్‌కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుశా ఖలో మహిళ పోలీసు పాత్ర కీలకమని, మంచిర్యాల జోన్ పరిధిలో పోలీసు అధికారులు, సిబ్బంది ఎంతో సమానంగా విధులు నిర్వహిస్తున్నారన్నారు. మహిళల్లో సంకల్ప శక్తి ఎక్కువగా ఉందని వారు ఏదైన సాధించగలరని అన్నారు. దేశంలో అన్ని రంగాల్లో పురుషులకంటే మహిళలే మెరుగ్గా రాణిస్తున్నారన్నారు. పురుషుకంటే స్త్రీలకు నిబద్ధత ఎక్కువగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ ప్రకాశ్, సీఐ ప్ర మోద్ రావు, మహిళ పోలీసు స్టేషన్ సీఐ నరేశ్, తాండూర్ కుమార స్వామి, మహిళ ఎస్ఐ హైమ పాల్గొన్నారు.

## మహిళలు భయం వీడాలి..

**ఆదిలాబాద్, మార్చి 8 (ప్రభాత సమాచారం)**
మహిళలు భయం వీడి అన్ని రంగాల్లో మరింతగా రాణించాలని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్ ఛార్జ్ ఆత్రం సుగుణ అన్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని కొమురంభీం కాలనీలో తుడుందెబ్బ, ఆదివాసీ మహిళా సంఘం ఆధ్వర్యంలో శనివారం జరిగిన మహిళా దినోత్సవం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మహిళలు చదువుకుని అన్ని రంగాల్లో రాణించినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ జీవన్ రెడ్డి కేక్ కట్ చేసి మహిళా పోలీస్ సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో మహిళా సిబ్బంది అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు అంజమ్మ, పద్మ, ఏఎస్ఐలు, తదితరులు పాల్గొన్నారు.





# ఆర్థిక అక్షరాస్యతపై మహిళలకు అవగాహన



**బోథ్, మార్చి 8 (ప్రభాత సమాచారం)**
అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బోథ్ మండలంలోని కౌటా (బి) గ్రామంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆవరణంలో శుక్రవారం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ శ్రీకాంత్ ఐకెపి ఎపిఎం మాధవ్ బోథ్ ఎమ్మెస్ అధ్యక్షురాలు ప్రమీల అంతర్జాతీయ మహిళా దినోత్సవం లో భాగంగా సంఘాల లీడర్లకు సంఘంలోని సభ్యులకు ఆర్థిక అక్షరాస్యత బ్యాంక్ లావాదేవీలు పంచ సూత్రాలు పుస్తక నిర్వహణ సమావేశాల వల్లే కలిగే లాభాలు. ధవాలి పుట్టగొడుగుల ఇటుక వస్తున్న సైతం నేరాలు తదితరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ శ్రీకాంత్ మాట్లాడుతూ దేశంలో జనాభాలు ఓటర్లు సగభాగమైనటువంటి మహిళా సోదరీమణులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా అభివృద్ధి కోసం సంక్షేమ కోసం అమలు చేస్తున్న పథకాలను నైపుణ్యాన్ని ఉపయోగించి ప్రతి పథకాన్ని సద్వినం చేసి మహిళలు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా పురుషులతో సమానంగా పోటీ పడాలని అప్పుడే మహిళలు నిజమైన సాధికార సాధించిన వారు అవుతారని అన్నారు.. ప్రతి సంఘంలో ఉన్న సభ్యురాలు బ్యాంకు లావాదేవీలు పంచ సూత్రాలు పై పూర్తి అవగాహన అలవర్చుకోవాలని ఈ పై పద్ధతుల పాటించడం వల్ల ఏ ఒక్క సభ్యురాలు కూడా ఎవరి చేతిలో మోసపోకుండా ఉండాలంటే ప్రతి సభ్యురాలు బ్యాంకులో జరిగే లాభాలు ఖ్ను ఎవరి డబ్బులు వారి స్వయంగా బ్యాంకులో వేయడం తీయడం నేర్చుకోవాలని అప్పుడే మీరు మూడో వ్యక్తి చేతిలో మోసపోకుండా మీ డబ్బును మీరు కాపాడుకోవచ్చు అని అన్నారు. ఎవరైనా అపరిచిత వ్యక్తులు మీకు ఫోన్ చేసి మీ ఓటిపి నంబర్ చెప్పండి మీకు డబ్బులు వస్తున్నాయి లేకపోతే మీకు లక్కీ డ్రాలో డబ్బులు పడతాయి అని ఎవరైనా ఫోన్ చేస్తే ఎవరికి కూడా ఓటిపి ఇవ్వవద్దని ఓటిపి చెప్తే మీ అకౌంట్ లో ఉన్న డబ్బులన్నీ గల్లంతా అవుతాయని అన్నారు. బోథ్ ఏపీఎం మాధవ్ మాట్లాడుతూ ప్రతి మహిళ తమలో ఉన్న నైపుణ్యాన్ని ఉపయోగించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల అభివృద్ధి కోసం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని అన్ని రంగాలలో మహిళలు ముందుకు దూసుకెళ్లాలని మహిళలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం ఎస్బిఐ అటల్ పెన్షన్ యోజన రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న బ్యాంకు రుణాలపై ఇన్సూరెన్స్ ప్రమాదవశాత్తు మరణించిన మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పించారు. మనిషి బ్రతకడానికి గుండె ఎంత అవసరమో ఒక ఒక స్వయం సహాయక సంఘం మంచి సంఘంగా గుర్తింపు పొందాలంటే కచ్చితంగా సంఘానికి పంచ సూత్రాలు పాటించాలని అప్పుడే ఆ సంఘానికి మంచి సంఘంగా గుర్తింపు వస్తుందని అన్నారు. బ్యాంకు నుంచి తీసుకుంటున్న లక్షల రూపాయల రుణాలను మహిళలను ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాల కోసం వేచించి మరింత లక్ష అధికారులు కావాలని కోరారు. మండల సమాఖ్య అధ్యక్షురాలు ప్రమీల మాట్లాడుతూ పొదుపుని అలవర్చుకోలేని మహిళలను భవిష్యత్తు లేదని ప్రతి మహిళ సంఘములో చేరాలని సంఘంలో చేరిన ప్రతి మహిళలకు రాబోయే రోజులలో మంచి భవిష్యత్తు ఉన్నదని గ్రామంలో ఒక మహిళా కూడా సంఘంలో లేకుండా బయట ఉండరాదని బయట ఉన్న వారిని ప్రతి ఒక్కరిని సంఘంలో సభ్యురాలుగా చేర్చాలని మహిళలని కోరారు. ప్రస్తుతము 15 సంవత్సరాలు ఉన్న యువతులతో కూడా కొత్త సంఘాలు ఏర్పాటు చేయొచ్చని ప్రభుత్వం సంఘాలలో చేరడానికి 15 సంవత్సరాల నుంచి 65 సంవత్సరాల వరకు సడలింపు ఇచ్చిందని అన్నారు. సంఘంలో ఉన్న ప్రతి మహిళలకు ఆర్థిక భద్రత ప్రభుత్వం కల్పించిందని అన్నారు. పిల్లలకు మంచి విద్యను అందించి భావితరాలకు ఉపయోగపడే విధంగా వారికి తయారు చేయాలని అన్నారు. ప్రభుత్వం మహిళలకు స్థానిక సంస్థలలో 33 శాతం రిజర్వేషన్ కల్పించమని రాబోయే రోజులలో అసెంబ్లీలో పార్లమెంట్లో కూడా మహిళలకు సముచితమైన స్థానం కల్పించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఒక కుటుంబ బాగుపడాలన్న పిల్లలు బాగుపడాలన్న ఆ కుటుంబంలో ఉన్న మహిళే ఆ కుటుంబానికి ఒక దీక్షిత్ గా ఆదర్శంగా ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సంఘాల అధ్యక్షులు స్వయం సహాయక సంఘంల సభ్యులు వివో ఏలు రాజ్ కుమార్ కళావతి జ్యోతి బ్యాంక్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### పార్లమెంటు అభివృద్ధే
# లక్ష్యంగా ముందుకు
### పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ



**మందమర్రి, మార్చి 8 (ప్రభాత సమాచారం)**
పెద్దపల్లి పార్లమెంట్ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తున్నానని, పార్లమెంట్ సమావేశాల్లో ప్రజా సమ స్యలను ప్రస్తావిస్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నానని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తెలిపారు. శనివారం మందమర్రిలో ఆర్టీసి బస్టాండ్‌ను సందర్శించారు. కార్యకర్త ఏర్పాటు చేసిన క్యాంటీన్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఎన్నుకున్న ప్రజల ఆశలు ఆకాంక్షలను నెరవేర్చడమే తమ ముందు ఉన్న లక్ష్యమన్నారు. పార్లమెంట్ పరిధిలోని రైల్వే స్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్ రైళ్ల నిలుపుదలకు కృషి చేస్తున్నానన్నారు. ఇటీవల కరోన కాలంలో నిలిచిపోయిన బల్లార్షా కాజిపేట రైళ్లను పునఃప్రారంభించామని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ సందర్భంగా ఎంపీని యూత్ కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మందతిరుమల్ రెడ్డి, రాయబారం కిరణ్ పాల్గొన్నారు.

## గోవుల రవాణా జరగకుండా చూడాలి

**బోథ్, మార్చి 8 (ప్రభాత సమాచారం)**
గోవుల అక్రమ రవాణా జరగకుండా చూడాలని గో రక్షక్ దళ్, హిందూ వాహిని, బజరంగ్‌దళ్, హిందూ సంఘాలు శనివారం బోథ్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ప్రవీణ్ కుమార్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోథ్ పీఎస్ పరిధిలో పెద్ద ఎత్తున గోవుల అక్రమ రవాణా, గోవధ జరగకుండా చూడాలని చర్యలు తీసుకోవాలని కోరారు.



# బరితెగించిన మెడికల్ మాఫియా..!



- ఉమ్మడి జిల్లాలో మెడికల్ మాఫియా మాయాజాలం
- పల్లెలకు విస్తరించిన వ్యాపారం
- నిబంధనలకు విరుద్ధంగా విచ్చలవిడిగా మెడికల్ షాపులు..
- అర్హత లేని సిబ్బందితో నడుస్తున్న ఫార్మసీలు
- డాక్టర్ల చీటి లేకున్నా యథేచ్ఛగా వివిధ రకాల మందుల విక్రయం
- ఆర్ఎంపీ, పీఎంపీలకు ప్రైవేట్ ఆసుపత్రుల భారీ ఆఫర్లు
- మామూళ్ల మత్తులో అధికారులు
- నామమాత్రపు తనిఖీలు..

ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మెడికల్ మాఫియా రోగులను రకరకాలుగా దోపిడీ చేస్తోంది. పలు ప్రైవేట్ హాస్పిటళ్ల యాజమాన్యాలు సంపాదనే ధ్యేయంగా సిండికేట్‌గా మారాయి. చిన్న, పెద్ద హాస్పిటల్ అనే తేడా లేకుండా ముందే ధరలను నిర్ణయించుకొని ఒకేరకంగా వసూలు చేస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా ఆర్ఎంపీ, పీఎంపీలకు కమీషన్లు ఇస్తూ దందా కొనసాగిస్తున్నాయి. రోగి ఆస్పత్రిలో చేరితే యాజమాన్యాలకు పండుగే అన్నట్లుగా పరిస్థితి నెలకొంది. మరోవైపు హాస్పిటల్‌కు అనుబంధంగా సొంతంగా మెడికల్ షాపులు నిర్వహిస్తూ డాక్టర్ ద్వారా నాణ్యత లేని మందులను రాయిస్తూ లాభాలను ఆర్జిస్తున్నాయి. తమకు ఎక్కువ లాభం ఉండే, నాసిరకమైన లోకల్ కనీసం ఐదు నుంచి పది రకాలు రాయాలని డాక్టర్లను యాజమాన్యాలు ఒత్తిడి చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కొంత మంది వైద్యులు ప్రత్యేకంగా సిబ్బంది నియమించుకొని మరి పల్లెల్లో మందుల విక్రయాలకు తెరతీశారు.**

ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో మెడికల్ షాపుల దందా అడ్డగోలుగా సాగుతోంది. సంబంధిత షాపుల నిర్వాహకులు ఎలాంటి నిబంధనలు పాటించకుండా ధనార్జనే ధ్యేయంగా తమ వ్యాపారాన్ని సాగిస్తున్నారు. డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ లేకుండానే మందుల విక్రయాలు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 600లకు పైగా మెడికల్ షాపులు నడుస్తుండగా వాటిల్లో చాలా వరకు నిబంధనలను పాటించడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కొనుగోలు చేసిన మందులకు కనీసం బిల్లులు కూడా ఇవ్వకుండా విక్రయాలు చేపడుతున్నారు. యాంటిబయాటిక్ మందులను డాక్టర్ల సూచనల మేరకు మాత్రమే ఇవ్వాల్సివుంటుంది. కానీ షాపుల నిర్వాహకులు తమ ఇష్టారీతిన వ్యవహరిస్తూ యాంటిబయాటిక్ మందులను ఇస్తున్నట్లు సమాచారం. దీంతో అనవసరంగా యాంటిబయాటిక్ మందులు వాడిన వారు సైడ్ ఎఫెక్ట్స్ వల్ల కొత్త రోగాల బారిన పడుతున్నారు.

**మెడికల్ షాపును నిర్వాహించాలంటే,,**

డ్రగ్ అండ్ కాస్మోటిక్ యాక్టు-1940, ఫార్మసీ యాక్టు-1948 ప్రకారంగా బీ ఫార్మసీ లేదా ఎం ఫార్మసీ పూర్తి చేసిన వారు మాత్రమే మెడికల్ షాపులను నిర్వహించాల్సి వుంటుంది. షాపు పర్మిషన్ తీసుకునే సందర్భంలో సంబంధిత పార్మసిస్టుల సర్టిఫికెట్లతోపాటు వ్యక్తిగత గుర్తింపు కార్డు ప్రతులు, చిరునామా తదితర వివరాలు దరఖాస్తుతో అను సంధానం చేసి డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌కు సమర్పించాల్సి వుంటుంది. అనంతరం సంబంధిత అధికారుల నుంచి అనుమతులు మంజూరైన తర్వాతే షాపులను నిర్వాహించాల్సి వుంటుంది.

**ఫార్మసిస్టులు లేకుండానే మందుల విక్రయాలు...**

జిల్లాలోని పలు మెడికల్ షాపుల్లో ఫార్మసిస్టులు లేకుండానే విక్రయాలు చేపడుతున్నారు. కనీసం ఫార్మసిస్టు పర్యవేక్షణలోనైనా మందులను ఇవ్వాల్సివుండగా 10వ తరగతి, ఇంటర్ అర్హత కల్గిన వారితో మందుల విక్రయాలు చేపడుతున్నారు. ఫార్మసీ పూర్తిచేసిన వారి సర్టిఫికెట్లతో షాపుల నిర్వాహకులు తమ దందాను సాగిస్తున్నారు. ఇందుకు సంబంధిత ఫార్మసిస్టులకు యేడాదికి రూ.15వేల నుంచి రూ.20వరకు చెల్లిస్తున్నట్లు తెలుస్తోంది.

**పట్టించుకోని అధికారులు..**

షాపుల నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ క్రయవిక్రయాలు సాగిస్తున్నారు. ఎలాంటి అర్హతలు లేకుండానే అడ్డదారిన పర్మీషన్లు పొందుతూ తమ దందాను సాగిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఆర్ఎంపీ, పీఎంపీలు తమ ప్రాథమిక చికిత్స కేంద్రానికి పక్కన వేరే వారి పేరిట మెడికల్ షాపును నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఇంత జరుతున్నా సంబంధిత ఔషద నియంత్రణ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని, సంబంధిత షాపుల నిర్వాహకుల నుంచి మామూళ్లు ముడుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో వీటిపై నియంత్రణ కరువైంది. పేదల అవసరం ఆసరా చేసుకుని మెడికల్ షాపుల యజమానులు డాక్టర్లలా సలహాలు ఇస్తూ అడ్డగోలుగా మందులు విక్రయిస్తున్నారు. అంతేకాకుండా యథేచ్ఛగా నకిలీ మందుల దందా సాగుతోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లాలో సుమారు 300 పైగా మెడికల్ షాపులు ఉండగా వీటిలో చాలా వరకు ఫార్మాసిస్టులు లేకుండానే విక్రయాలు చేస్తున్నారు. రోగి మెడికల్ షాపులకు వెళ్లి జబ్బు పేరు చెబితే ఇంటర్మీడియట్ కూడా చదవని వారు మనకు మందులు ఇస్తున్నారు. కనీసం డాక్టర్ ప్రిస్క్రిప్షన్ కూడా అవసరం లేదు. ఏ మందులు ఎన్ని రోజులు వాడాలో మెడికల్ షాపుల నిర్వహకులే చెబుతారు. ఈ విధంగా కొమురం భీం ఆసిఫాబాద్ గిరిజన జిల్లాలో మెడికల్ షాపుల నిర్వాహకులు అడ్డగోలుగా బిజినెస్ చేస్తున్నారు. ప్రజల ప్రాణాలు గాల్లో దీపంలా మారాయి. చర్యలు తీసుకోవాల్సిన అధికా రులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి.

**పట్టించుకోని అధికారులు..**

వెనుకబడిన కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో మెడికల్ షాపులపై జౌషధ నియంత్రణ అధికారుల నిఘా కొరవడింది. డ్రగ్ ఇన్స్పెక్టర్ ఎప్పుడూ వస్తారో.. ఎప్పుడూ తనిఖీ చేస్తారో తెలియకుండా ఉంది. ఏది ఏమైనా ఔషధ నియంత్రణ అధికారులు స్పందించి అర్హత లేకుండా మెడికల్ షాపులు నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు.
మెడికల్ దందా..లైసెన్స్ ఒకరిది.. నిర్వహణ మరొకరిది..

**అధిక లాభాలు ఇచ్చే మందులే విక్రయం..**

నిర్మల్ జిల్లాలోనూ ప్రజల ఆరోగ్యాన్ని పక్కన పెట్టి కేవలం ధనార్జనే ధ్యేయంగా మెడికల్ షాపుల దందాను కొనసాగిస్తున్నారు. ఇందుకోసం మెడికల్‌లో అత్యధికంగా లాభాలు ఇచ్చే నాణ్యతలేని మందులను రోగులకు తెచ్చి ఆంటగడూ వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. వైద్యులు యాం టీబయాటిక్సి సూచించినప్పుడు ఎందుకోసం రాశారో సదరు ప్రిస్క్రిప్షన్ లో రాయాల్సి దేనని గతంలో కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దాని ప్రకారమే మెడికల్ షాపుల నిర్వాహకులు మందులు ఇవ్వాల్సి ఉంటుంది. కానీ ఈ నిబంధనలను ఎక్కడా పాటించడం లేదు. షాపులో ఏది అందు బాటులో ఉంటే అది.. దీనిపై ఎక్కువ లాభం ఉంటే ఆ మందుగానే రోగులకు ప్రతిపాదిస్తున్నారు. అలాగే ఎలాంటి అనుమతులు లేని కొన్ని మందులను సైతం గుట్టుచప్పుడు కాకుండా అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు. మెడికల్ షాపుల్లో ఫార్మాసిస్టులు లేకుండానే మందుల అమ్మకాలు చేస్తున్నారు. అడ్డదారిన అనుమతులు పొందుతూ ఇష్టానుసారంగా మెడికల్ దందాను నిర్వహిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లోనైతే మెడికల్ షాపుల నిర్వాహకులే తమ షాపు పక్కనే ఆర్ఎంపీ డాక్టర్లను పెట్టి మెడికల్ షాపులను కొనసాగిస్తున్నారు. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండానే మందులు ఇస్తున్నారు. యాంటీబయాటిక్స్ తో పాటు రెండు మూడు రకాల ట్యాబ్లెట్లు ఇచ్చి సొమ్ము చేసుకుంటున్నారు.

**జ్వరం... జలుబు.. తలనొప్పి ఇలా ఏదైనా ప్రజలు నేరుగా మెడికల్ షాపునకు వెళ్ళి మందులు కొనుగోలు చేస్తున్నారు. డాక్టర్ ప్రిస్కిప్షన్, కనీసం ఫార్మసిస్ట్ లేకుండా మెడికల్ షాపు యజమానులు మందులు అందజేస్తున్నారు. యాంటిబయాటిక్స్‌తోపాటు రెండు, మూడు రకాల టాబ్లెట్లు ఇచ్చి ప్రజల అవసరాలను 'క్యాష్' చేసుకుంటున్నారు. మందులు వాడినా జబ్బు నయం కాకపోతే అప్పడు వైద్యులను సంప్రదిస్తున్నారు. ప్రజలు నేరుగా కొనుగోలు చేస్తుండడంతో మెడికల్ షాపులు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. మెడికల్ షాపు వారు ఇచ్చే మందులతో తాత్కాలికంగా ఉపశమనం పొందుతున్నా దీర్ఘకాలికంగా దుష్పరిణామాలు ఉంటాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు.**

**లైసెన్స్ ఒకరిది.. నిర్వహణ మరొకరిది..**

నిబంధనలకు విరుద్ధంగా మెడికల్ షాపులు గల్లీ గల్లీకి పుట్టుకొస్తున్నాయి. మెడికల్ షాప్ బీ ఫార్మసీ పూర్తి చేసిన వారేఉంటూ మందులు ఇవ్వాలి. కానీ జిల్లాలో చాలా వరకు అద్దెకు సర్టిఫికెట్లు తెచ్చుకొని లైసెన్స్ తీసుకొని మెడికల్ దుకాణాలను నిర్వహిస్తున్నావారే అధికంగా ఉన్నారు. సంబంధిత శాఖ అధికారుల ఆశీస్సులతోనే దందా ఏ టెన్షన్ లేకుండా సాఫీగా సాగుతోందనే విమర్శలు ఉన్నాయి.

ఇప్పుడు చిన్న క్లినిక్ నుంచి నర్సింగ్ హోం వరకు ఎవరికీ వారే మెడికల్ షాపులు ఏర్పాటు చేసుకుని కాస్త అనుభవం ఉన్నవారితో మందులు అమ్మీ క్యాష్ చేసుకుంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్ఎంపీలు ఇళ్లలో మెడికల్ షాపులను తలపించేలా అన్ని రకాల మందులను తమ వద్ద ఉంచుకు న్నారు. నిజానికి ఆర్ఎంపీల వద్ద ఏ మందులు ఉండకూ డదు. వారి వద్దకు వచ్చిన వారికి ప్రధమ చికిత్స మాత్రమే చేయాల్సి ఉంటుంది. కానీ ఇక్కడ ఇష్టాను సారంగా మందులు.. ఇంజక్షన్లు ఇస్తున్నారు. ఇటీవల వాంకిడి మండలంలో ఓ ఆర్ఎంపీ డాక్టర్ మందులు విక్రయిస్తూ పోలీసులకు పట్టుబడ్డాడు.

# ఖానాపూర్, సారంగాపూర్ అడవిలో కార్చిచ్చు

ఖానాపూర్, మార్చి 8 (ప్రభాత సమాచారం)
మండలంలోని సత్తనపల్లి, అడవి సారంగాపూర్ తదితర గ్రామాల శివారులోని అటవీ ప్రాంతంలో కార్చిచ్చుతో దగ్ధమవుతోంది. పలుచోట్ల భారీ వృక్షాలు, కలప దుంగలు కాలిబూడిదవుతున్నాయి. వేసవి ప్రారంభానికి ముందే పలుచోట్ల మంటలు రాజేసుకున్న సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. మంటలకు విలువైన టేకు కలప వృక్షాలు దగ్ధంతో ప్రభుత్వానికి తీరని నష్టం వాటిల్లుతోంది. పలుచోట్ల ప్లాంటేషన్లకు నష్టం జరిగే అవకాశం ఉంది. జంతువుల మనుగడకు సైతం కార్చిచ్చుతో ముప్పు వాటిల్లే అవకాశం నెలకొంది. రోడ్డు పక్కనే పరిస్థితి ఇలా ఉంటే, అడవి ప్రాంతాల్లో పరిస్థితి ఎలా ఉందో అనే విషయం చర్చనీయాంశంగా మారింది. అడవిలో రాలిన ఆకును శుభ్రపర్చే సిబ్బంది ఉన్న నిర్లక్ష్యంతో ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయమై ఎస్ఆర్వో కిరణను వివరణ కోరగా, సిబ్బందితో ఎప్పటికప్పుడు మంటలు ఆర్పే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు.





## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

గుడిహత్నూర్, మార్చి 8 (ప్రభాత సమాచారం)
గుడిహత్నూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో ఆగి ఉన్న ఐచర్‌ను లారీ ఢీకొని ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నమక్కల్ జిల్లా తమిళనాడు రాష్ట్రానికి చెందిన లారీ గుజరాత్‌కు వెళుతుండగా ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో అగి ఉన్న ఐచర్ ను లారీ ఢీకొనగా ఈ ప్రమాదంలో డ్రైవర్ మురుగేషన్ (40) అక్కడి కక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలానికి ఇచ్చోడా సిఐ భీమేష్,ఎస్సై మహేందర్ చేరుకొని దర్యాప్తు చేపట్టారు.

## ఎద్దు దాడిలో వృద్ధుడి దుర్మరణం

ఉట్నూర్, మార్చి 8 (ప్రభాత సమాచారం)
ఎద్దు దాడితో వృద్ధుడు మృతి చెందిన సంఘటన ఉట్నూర్ మండలంలో చోటు చేసుకుంది. సానికులు తెలిపిన వివరాల ప్రకారం శ్యాంపూర్ గ్రామ పరిదిలో బుడుందేవ్ నగర్‌కు చెందిన వృద్ధుడు సాయిలు(68) శనివారం ఉదయం రోడ్డు వైపు నుంచి నడుచుకుంటూ వెళ్తుండగా ఒక్కసారిగా ఎద్దు దాడి చేసింది. అక్కడున్న వారు ఎద్దును చెదరగొట్టారు. ప్రమాదంలో గాయపడిన వృద్ధున్ని ఆస్పత్రికి తరలించారు. ఆయన చికిత్స పొందుతూ మరణించినట్లు వైద్యులు తెలిపారు.

## రక్తహీనతతో బాలింత మృతి

ఉట్నూర్, మార్చి 8 (ప్రభాత సమాచారం)
ఓవైపు అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటున్న వేళ ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ ఏజెన్సీ ప్రాంతంలో నెల రోజుల బాలింత రక్తహీనతతో మృతి చెందిన ఘటన కలకలం రేపింది. నిర్మల్ జిల్లా కడెం మండలంలోని ఉడుంపూర్ గ్రామానికి చెందిన భగవంత్ రావు-శ్రీవిద్య దంపతులు ఉపాధి నిమిత్తం ఉట్నూర్ మండలం లక్కారం గ్రామానికి వచ్చి కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. శ్రీవిద్య నెలక్రితం రిమ్స్‌లో పాపకు జన్మనిచ్చింది. ప్రసవ సమయంలో రక్తహీనతతో బాధపడగా చికిత్స అనంతరం ఆమెను ఇటీవల ఇంటికి పంపారు. ఈ క్రమంలో శనివారం తెల్లవారు జామున ఆరోగ్యం క్షీణించి లక్కారంలో మృతి చెందింది. తల్లి మృతి అనంతరం పసికందు గుక్కపెట్టి ఏడుస్తున్న హృదయవిదారక దృశ్యం పలువురిని కంటతడి పెట్టించింది. బాలింత మృతి విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పసికందుకు పాలు అందించే బాధ్యత తాను తీసుకుంటానని తెలిపారు.

## పంట రక్షణకు వెళ్లి
## విద్యుత్ కంచె తగిలి రైతు మృతి

ముథోల్, మార్చి 8 (ప్రభాత సమాచారం)
విద్యుత్ కంచె ఓ రైతు ప్రాణం తీసింది. అడవి జంతువుల బారి నుంచి పంట రక్షణ కోసం వెళ్లి కరెంట్ తీగలకు తగిలి మృతిచెందాడు. మండలంలోని మహలింగి గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఏఎస్సై శ్యాముల్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన రైతు తురాటి గంగాధర్ (60) వ్యవసాయం చేస్తుంటాడు. అడవి జంతువుల బారి నుంచి పంటను రక్షించేందుకు విద్యుత్ కంచె తీగలు ఏర్పాటు చేసుకున్నాడు. శుక్రవారం చేనులో పంట రక్షణ కోసం వెళ్తున్నానని కుటుంబీకులకు చెప్పి బయల్దేరాడు. రాత్రి ఇంటికి తిరిగి రాలేదు. శనివారం ఉదయం వారు చేనులో వెళ్లి చూసేసరికి విద్యుత్ కంచె తీగలకు తగలి విగతజీవిగా పడి ఉన్నాడు. పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని పరిశీలించి భార్య గంగామణి ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య



నర్సాపూర్ (జి), మార్చి 8 (ప్రభాత సమాచారం)
అప్పుల బాధతో రైతు ఉరేసుకుని ఆ త్మహత్యకు పాల్ప డ్డాడు. మండలంలోని గొల్లమాడలో ఈ ఘటన చోటుచేసుకుంది. హెడ్ కానిస్టేబుల్ ఎండీ.జలాలుద్దీన్ కథనం ప్రకారం.. గ్రా మానికి చెందిన రైతు నీరటి గంగాధర్ (44) వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. గత రెండేళ్లుగా పంట సాగుచేస్తున్నాడు. సరైన దిగుబడి రాలేదు. పంట పె ట్టుబడి కోసం ఇతరుల వద్ద రూ.2 లక్షల అప్పు తీసుకున్నాడు. తిరిగి చెల్లిస్తాననో లే దో అని మనస్తాపం చెంది శనివారం గ్రామ శివారులోని చెట్టుకు ఉరేసుకున్నాడు. భార్య సవిత ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు కానిస్టేబుల్ తెలిపారు.

## కార్మికుల సమస్యల పరిష్కారానికి ఏఐటీయూసీ కృషి



కాసిపేట, మార్చి 8 (ప్రభాత సమాచారం)
సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధనకు గుర్తింపు సంఘంగా ఏఐటీయూసీ కృషి చేస్తుందని సంఘం బెల్లంపల్లి బ్రాంచి కార్యదర్శి దాగం మల్లేష్ తెలిపారు. మందమర్రి ఏరియా కాసిపేట 1 గనిపై శనివారం గేట్ మీటింగ్ నిర్వహించారు. గుర్తింపుసంఘం ఏఐటీయూసీ, సీఅండ్ అండీతో జరిగిన స్ట్రక్చర్ సమావేశంలోని అంశాలను వివరిం చారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ గని ఫిట్ కార్యదర్శి మిను గు లక్ష్మీనారాయణ, ఏఐటీయూసీ నాయకులు తదితరులు న్నారు. సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో తమ సంఘం ముందంజలో ఉందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నాయకులు అన్నారు. మందమర్రి ఏరియా శాంతిఖని గనిపై శనివారం జరిగిన గేట్ మీటింగ్లో నాయకులు పాల్గొని మాట్లాడారు. 7న హైదరాబాద్‌లో సింగరేణి యాజమాన్యంతో జరిగిన స్ట్రక్చరల్ సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు చర్చించి 14 డిమాండ్లకు అగ్రిమెంట్ చేసుకున్నట్లు తెలిపారు. కార్మిక వర్గ ప్రయోజనాలను కాపాడటానికి ఎర్రజెండా యూనియన్ ఎంతటి పోరాటాలకైన ముందుంటుందని ప్రకటించారు. సమావేశంలో శాంతిఖని గని ఏఐటీయూసీ ఫిట్ సెక్రెటరీ మంతెన రమేష్, నాయకులు పి.రాజలింగు, మిట్టపల్లి రమేష్, ఆర్.ప్రవీణ్, దాడి రమేష్, సంతోష్ కుమార్, రామకృష్ణ, ప్రకృడా, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సమాన పనికి సమాన వేతనం అందించాలి



ఆసిఫాబాద్, మార్చి 8 (ప్రభాత సమాచారం)
సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షురాలు శాంతికుమారి డిమాండ్ చేశారు. శనివా రం జిల్లా కేంద్రంలోని బాలికల డిగ్రీ కళాశాలలో 'ప్రమాదంలో మహిళల హక్కులు- మన కర్తవ్యం' అనే అంశంపై మహిళా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రంలో మహిళా ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చినట్లుగా చైల్డ్ కేర్ లీవ్ రెండేళ్లకు గాను ఇవ్వాలని, కాంట్రాక్ట్ సిస్టంలో పని చేస్తున్న కేజీబీవీ ఉపాధ్యాయులకు సమాన పనికి సమాన వేతనం అందించాలని కోరారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్లో పని చేస్తున్న వారి కి భారతీయ లేబర్ కోడకు అనుగుణంగా మీ నిమం పే స్కేల్ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ప్రిన్సిపాల్ శారద, అధ్యాపకులు తిరుమల, శారద, సవిత తదితరులు పాల్గొన్నారు.

## నగదు దొంగిలించిన వ్యక్తి అరెస్టు




సోన్, మార్చి 8 (ప్రభాత సమాచారం)
నగదు దొంగిలించిన వ్యక్తిని అరెస్టు చేసి, సొమ్ము రికవరీ చేసినట్లు ఏఎస్పీ రాజేష్ మీనా తెలిపారు. జిల్లా కేంద్రంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈమేరకు వివరాలు వెల్లడించారు. బీహార్ రాష్ట్రానికి చెందిన సాకట్ యాదవ్ గత 12 ఏళ్లుగా సోన్ మండలం న్యూవెల్మల్ గ్రామానికి చెందిన సౌమ్య ఫెర్టిలైజర్ షాప్ పనిచేస్తున్నాడు. శుక్రవారం అర్ధరాత్రి సమయంలో షెటర్ తాళం పగులగొట్టి కౌంటర్లో రూ.96 వేలు దొంగతనం చేశాడు. శనివారం ఉదయం యజమాని గోల దయాసాగర్ గమనించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సీసీ కెమెరాల ఆధారంగా పోలీసులు ఐదు గంటల్లో కేసును ఛేదించారు. దొంగను పట్టుకుని సొమ్మును రికవరీ చేశారు. కేసు ఛేదించిన సోన్ సీఐ నవీన్ కుమార్, ఎస్సైలు గోపి, శ్రీకాంత్, సిబ్బంది భీమన్ననుఎస్పీ జానకీ షర్మిల అభినందించారు.

## చోరీలకు పాల్పడుతున్న
## ఇద్దరు మైనర్ల అరెస్టు
### ఏడు బైక్‌లు స్వాధీనం

ఆదిలాబాద్, మార్చి 8 (ప్రభాత సమాచారం)
జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు మైనర్లను అరెస్టు చేసినట్లు ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్.జీవన్ రెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంలోని 1వ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ మేరకు వివరాలు వెల్లడించారు. నిర్మల్ కేంద్రంగా ఉండే ఇద్దరు మైనర్లు ఆరు నెలలకోసారి ఆదిలాబాద్‌కు వస్తూ చోరీలకు పాల్పడుతున్నారు. బైక్‌లతో పాటు నేరడిగొండ, ఇచ్చోడ ఆలయాల్లోనూ చోరీలు చేశారు. శనివారం ఉదయం లాండసాంగ్వీ ఎక్స్ రోడ్ వద్ద పోలీసులు తనిఖీలు చేస్తుండగా అనుమానస్పదంగా బైక్‌పై వెళ్తున్న ఇద్దరిని పట్టుకున్నారు. విచారించగా ఏడు బైక్లను దొంగలించినట్లుగా అంగీకరించారు. వారి వద్ద ఉన్న రెండు బైక్‌లు, మరో ఐదు బైక్‌లను స్వాధీనం చేసుకున్నామని డీఎస్పీ తెలిపారు. గతంలో వీరిపై అనేక కేసులు నమోదై ఉన్నాయన్నారు. వీరితోపాటు పెయౌహాన్‌తో మరో మైనర్ బాలుడు కలిపి నలుగురు చోరీలకు పాల్పడుతున్నట్లు విచారణలో తేలిందన్నారు. 1వ టౌన్ పరిధిలో ఐదు, టూటౌన్, మావల స్టేషన్ల పరిధిలో ఒక్కో బైక్‌ను దొంగలించినట్లుగా ఆయన వెల్లడించారు. చాకచక్యంగా వీరిని పట్టుకున్న పోలీసులను ఆయన అభినందించారు. సమావేశంలో సీఐలు సునీల్ కుమార్, కరుణాకర్రావు, ప్రణీదర్, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.



### ఆదిలాబాద్ వాసికి అరుదైన అవకాశం

# ఇంపీరియల్ కాలేజ్ ఆఫ్ లండన్, కేంబ్రిడ్జిలో పరిశోధనలు చేసే ఛాన్స్

### మేరిక్యూరి పోస్ట్ డాక్టోరల్ ఫెలోషిప్‌కు ఎంపికైన విద్యాసాగర్

**ఆదిలాబాద్, మార్చి 8 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన డాక్టర్ దేవతడే విద్యాసాగర్ ప్రపంచంలోనే అత్యుత్తమమైన ఇంపీరియల్ కాలేజ్ ఆఫ్ లండన్, కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయాల్లో పరిశోధనలు చేసే అవకాశాన్ని దక్కించుకున్నాడు. 96 శాతం స్కోరుతో ప్రతిష్ఠాత్మక మేరిక్యూరీ పోస్ట్ డాక్టోరల్ ఫెలోషిప్ కి ఎంపికయ్యాడు. ప్రపంచవ్యాప్తంగా అనేక మంది ఈ ఫెలోషిప్‌కు పోటీ పడగా.. శక్తి, పర్యావరణ సవాళ్లను తట్టుకునే విధానంలో సుస్థిర సోలార్ కాంతి పరిష్కారాలను అందించడం మీద దృష్టి పెట్టిన అతని పరిశోధనా ప్రతి పాదన ప్రపంచవ్యాప్తంగా ఉన్న పత్రాల మధ్య అత్యుత్తమమైనదిగా నిలిచింది. అగ్రశ్రేణి ఆరు శాతం పరిశోధకుల్లో ఆయన ఒకరిగా నిలిచారు.



**చిన్న పట్టణం నుంచి..**

ఆదిలాబాద్ పట్టణంలోని పిట్టల్ వాడ కాలనీకి చెందిన దేవతాడే ఘన్ శ్యాం-శశికళ దంపతుల చిన్న కుమారుడైన విద్యాసాగర్ అనేక సవాళ్లను అధిగమించి తన విద్యాభ్యాసాన్ని పూర్తి చేశాడు. ఆసిఫాబాద్‌లోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో పదో తరగతి వరకు చదివాడు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని విద్యార్థి జూనియర్ కళాశాలలో ఇంటర్మీయట్, ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో డిగ్రీ పూర్తి చేశాడు. ఆ సమయంలో గురువు సూర్యప్రకాశ్‌తో ప్రేరణ పొంది, ఆయన మార్గదర్శకత్వంతో హైదరాబాద్ యూనివర్సిటీలో సీటు సంపాదించి, స్కూల్ ఆఫ్ కెమిస్ట్రీ నుండి కెమిస్ట్రీలో మాస్టర్స్ డిగ్రీని పూర్తి చేశాడు. అనంతరం నాగ్ పూర్ లోనివిశ్వేశ్వరయ్య జాతీయ సాంకే తిక సంస్థ (వీఎన్ఐటీ)లో మెటీరియల్ కెమెస్ట్రీలో పీహెచ్ డీ చేసి ప్రతిభ కనబర్చాడు.

**పరిశోధనల్లో మేటి..**

విద్యాసాగర్ పీహెచ్ డీ పూర్తి చేసిన తర్వాత హైదరాబాద్ ఐఐటీ, సౌత్ కొరియాలోని క్యూంగ్పుక్ నేషనల్ యూనివర్సిటీలో పోస్ట్ డాక్టోరల్ స్థానాలకు ఎంపికయ్యాడు. ప్రస్తుతం కొరియా ఎనర్జీ టెక్నాలజీ ఇనిస్టిట్యూట్ (కేఈఎన్-టెక్)లో ఆహ్వానిత శాస్త్రవేత్తగా వ్యవహరిస్తున్నాడు. ప్రస్తుతం అతని పరిశోధనలు పెరోవ్ స్కైట్ సోలార్ సెల్స్, ఆర్టిఫిషియల్ ఫొటో సింథసిస్ ద్వారా శక్తి, పర్యావరణ సమస్యలకు స్థిరమైన పరిష్కారాలను అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టాయి. కాగా, శాస్త్రీయ ఆవిష్కరణలో డాక్టర్ విద్యాసాగర్ అంకితభావం చిన్న పట్టణాల నుంచి వచ్చే ఔత్సాహిక పరిశోధకులకు ఎంతగానో ప్రేరణగా నిలుస్తుంది. పట్టుదల ఉంటే తమ కలలను సాకారం చేయవచ్చని నిరూపిస్తుంది.

**తల్లిదండ్రులు, గురువుల ప్రోత్సాహం వల్లే.. దేవ్ తాడే విద్యాసాగర్**

నేను సాధిస్తున్న విజయాలకు నా కుటుంబ సభ్యుల ప్రోత్సాహమే కారణం. సాంఘిక సంక్షేమ హాస్టల్‌లో పని చేస్తున్న తండ్రి ఘన్ శ్యాం, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గురువు సూర్యప్రకాశ్ సార్ ఎంకరేజ్ చేశారు. నా భార్య, స్నేహితులు ఇచ్చిన మద్దతునూ ఎప్పటికీ మరిచిపోలేను.

# బాలింత దుర్మరణం

### మానవతా దృక్పథంతో అంత్యక్రియలకు వెడ్మ ఫౌండేషన్ చేయూత

**ఉట్నూర్, మార్చి 8 (ప్రభాత సమాచారం)**

మండలంలోని లక్కారం గ్రామంలోని ఆదివాసీ కోలాం తెగకు చెందిన నెల రోజుల బాలింత ఆత్రం శ్రీవిద్య శుక్రవారం రాత్రి హఠాత్తుగా మృతి చెందింది. దీంతో ఆ పసికందుకు తల్లి బంధం దూరమైంది. విషయం తెలుసుకున్న వెడ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ గారు తీవ్రంగా చలించిపోయారు. మానవతా దృక్పథంతో స్పందించి శ్రీవిద్య అంత్యక్రియలకు వెడ్మ ఫౌండేషన్ తరుపున శ్రీవిద్య తల్లి టెకం లక్ష్మికు 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఆమె మృతి పట్ల తీవ్ర సంతాపం ప్రకటించారు. కార్యక్రమంలో వెడ్మ ఫౌండేషన్ సభ్యులు నగేష్, కనక సుధాకర్, మాజీ సర్పంచ్ మర్సుకొల తిరుపతి, ఏఎంఎస్ షేక్ ఓసామా పాల్గొన్నారు.



# బాలల సంరక్షణపై ప్రత్యేక దృష్టి





**మంచిర్యాల, మార్చి 8 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో బాలల సంరక్షణ దిశగా ప్రత్యేక దృష్టి సారించి అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో బాలసదనం భవనం నిర్మాణానికి డి.సి.పి. ఎ.భాస్కర్, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్సాగరావు, జిల్లా సంక్షేమశాఖ అధికారి రౌఫ్ ఖాన్‌లతో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాలల సంరక్షణ దిశగా తీసుకుంటున్న చర్యలలో భాగంగా 1 కోటి 34 లక్షల రూపాయల మిషన్ వాత్సల్య నిధులతో నూతన బాల సదనం భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం మహిళలు, పిల్లల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందని, ఇందులో భాగంగా బాల సదనం ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, బాలలు తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ గద్దెలకు నిప్పు

**ఆసిఫాబాద్, మార్చి 8 (ప్రభాత సమాచారం)**

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలం డబ్బా గ్రామపంచాయతీ పరిధిలో గల సమ్మక్క సారలమ్మ గద్దెలను గుర్తు తెలియని దుండగులు నిప్పంటించడాన్ని శనివారం కాగజ్ నగర్ మండల బీజేపీ అధ్యక్షులు పుల్ల అశోక్ తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర ప్రభుత్వం హిందూ దేవాలయాలకు రక్షణ కల్పించడం లేదని ఆరోపించారు. ఇలాగే కొనసాగితే హిందూ సమాజం చూస్తూ ఊరుకోదని అన్నారు. శ్రీరామ్ అనే నినాదంతో ప్రతిఘటిస్తుందని హెచ్చరించారు.





# టైర్ పేలి లారీ బోల్తా

### డ్రైవర్ మృతి - గుడిహత్నూర్ వద్ద ఘటన

**గుడిహత్నూర్, మార్చి 8 (ప్రభాత సమాచారం)**

లారీ టైర్ పేలి బోల్తాపడిన ఘటన మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో శనివారం చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాలు.. తమిళనాడులోని నమక్కల్ జిల్లాకు చెందిన లారీ దుస్తుల లోడ్ వెళ్తుంది. మార్గమధ్యలో ఒక్కసారిగా టైరు పేలి పక్కనే నిలిచి ఉన్న ఐచర్ వాహనాన్ని ఢీకొట్టి అండర్పాస్ పాస్ వద్ద రోడ్డుపై పడింది. దీంతో క్యాబిన్ నుజ్జునుజ్జుయింది. అటు నుంచి వెళ్తున్న పలువురు, ఎన్పీడీసీఎల్ హెల్పర్ హన్మంతు, మధ్యప్రదేశ్కు చెందిన దుస్తుల వ్యాపారి వేర్వేరు బైక్లపై వస్తున్నారు. దుస్తుల వ్యాపారి బైక్పై పై నుంచి టైర్లు పడడంతో వాహనం ధ్వంసమైంది. ప్రమాదం జరిగిన క్షణంలో హెల్పర్ బైక్‌పై పడ్డ రివిట్మెంట్ బండలతో వాహనం దెబ్బతింది. ప్రమాద విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకున్నారు. నుజ్జునుజ్జుయిన క్యాబిన్లో ఇరుక్కున్న డ్రైవర్ మురుగేశన్ (49) బయటకు తీయించారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేందర్ తెలిపారు.

**తప్పిన పెను ప్రమాదం..**

ఈ ఘటన శుక్రవారం జరిగి ఉంటే పెను ప్రమాదంగా మారేది. అంగడి బజార్ సంత వల్ల ఈ ప్రాంతమంతా కిక్కిరిసిన జనాలతో ఉండేది. ఈ ప్ర మాదం జరిగి ఉంటే పదుల సంఖ్యలో మృతి చెందేవారు. జాతీయ రహదారి నిర్మాణంలో జరిగిన లోపాల వల్లే ఈ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ రహదారిపై నిత్యావసరాల కోసం లారీలను నిలపడం సైతం ఒక కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు.



# ఫీజు రాయితీని వినియోగించుకోవాలి

### కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ దోత్రే - ఎల్ఆర్ఎస్‌పై అవగాహన

**ఆసిఫాబాద్, మార్చి 8 (ప్రభాత సమాచారం)**

ప్లాట్ల క్రమబద్ధీకరణ కోసం ప్రభుత్వం కల్పించిన ఫీజు రాయితీని యజమానులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ వెంకటేశ్ దోత్రే సూచించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ దీపక్ తివారి, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, దరఖాస్తుదారులు, సబ్‌రిజిస్ట్రార్ రైటర్లకు శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎస్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకుని రెగ్యులరైజ్ కోసం ఎదురుచూస్తున్న వారికి ప్రభుత్వం సువర్ణావకాశం కల్పించిందని తెలిపారు. ఈ నెల 31లోపు ఫీజు చెల్లించినవారికి 25 శాతం రాయితీ ఇవ్వనుందని పేర్కొన్నారు. జిల్లాలోని ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ మున్సిపాలిటీల పరిధిలో 3,529 దరఖాస్తులు రాగా, 3,102 దరఖాస్తులను గుర్తించి ఎల్ఆర్ఎస్ చే సుకోవాలని లేఖలు పంపించినట్లు తెలిపారు. 335 గ్రామ పంచాయతీల పరిధిలో 4,170 దరఖాస్తులు రాగా, 1,665 పెండింగ్లో ఉన్నాయని పేర్కొన్నా రు. ఇప్పటివరకు 32 మంది ఎల్ఆర్ఎస్ కోసం ఫీజు చెల్లించి ప్రొసీడింగులు పొందినట్లు తెలిపారు. గతంలోలాగా కాకుండా ఇప్పుడు ఎస్ఆర్ఎస్ రుసుం చెల్లిస్తే సంబంధిత అధికారులు పరిశీలిస్తారని పేర్కొన్నారు. ఇంటి నిర్మాణంలో ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలంటే తప్పనిసరిగా ప్లాట్లు రెగ్యులరైజ్ చేసుకోవాలని సూచించారు. బ్యాంక్ రుణసౌకర్యం కూడా పొందవచ్చని తెలిపారు. సమస్యలు ని వృత్తి చేసుకునేందుకు గ్రామ పంచాయతీ, మున్సిపల్ అధికారులను నేరుగా సంప్రదించాలని పేర్కొన్నారు. కాగజ్‌నగర్ మున్సిపాలిటీ హెల్ప్ డెస్క్ 6300688040, ఆసిఫాబాద్ మున్సిపాలిటీ హెల్ప్ డెస్క్ 966648821 నంబర్లలో, గ్రామపంచాయతీల్లో కార్యదర్శులను సంప్రదించాలని సూచించారు. సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతిగౌడ్, మున్సిపల్ కమిషనర్లు భుజంగరావు, అంజయ్య, టౌన్ ప్లానింగ్ అధికారి యశ్వంత్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఆ విషయంలో చాలా బెటర్..



సినిమా ఎలా ఉన్నా.. సక్సెస్ అని చెప్పుకునే రోజులు లేవిప్పుడు. సినిమా ఫలితాన్ని నటీనటులు ఓపెన్‌గానే చెప్పేస్తున్నారు. రిలీజ్ అయిన వెంటనే వాళ్లకి రిజల్ట్ తెలిసినా బిజినెస్ పరంగా ఏవో లావాదేవీలు ఉంటాయి కాబట్టి అప్పటికైతే సైలెంట్‌గా ఉంటున్నారు. కానీ తర్వాత తర్వాత మాత్రం ఓపెన్ అయిపోతున్నారు... జిగ్రాలో అలియా అద్భుతంగా నటించారు. తను అల్ఫా లేడీ అంటూ ఈ మధ్య అలియా భట్‌ని తెగ పొగిడేశారు సమంత. నటన పరంగా సమంత మాత్రమే కాదు.. చాలా మంది కాంప్లిమెంట్లు ఇచ్చేశారు ఆలియాకు. కానీ, సినిమా రిజల్ట్ అనుకున్నట్టే వచ్చిందా అంటే నో.. దీని గురించి రీసెంట్‌గా మాట్లాడారు అలియా. జిగ్రా తన డ్రీమ్ ప్రాజెక్ట్ అని చెప్పారు అలియా. దర్శకుడు వాసన్ బాలా ఎంతో కష్టపడి తీసినా, ఫలితం వేరేగా వచ్చింది.. అలాగని నిరాశపడిపోయి కూర్చోలేం కదా.. అన్నది ఆలియా చెబుతున్న మాట. అంతే కాదు.. తనకు నటనంటే ఇష్టమని, సినిమా అంటే ప్రాణమని.. అందుకే జయాపజయాలకు అతీతంగా సినిమాలు నిర్మిస్తున్నాననీ అంటున్నారు అల్ఫా లేడీ. ప్రస్తుతం అల్ఫాలో నటిస్తున్నారు అలియా. . హిట్ వచ్చిందని ఖుషీ అవ్వడం, ఫ్లాప్ వచ్చిందని కుంగిపోవడం తనకు తెలియదంటారు ఈ లేడీ. ఓటమి ఎదురైనప్పుడు బాధ కచ్చితంగా ఉంటుందని, అయితే దాన్నుంచి చాలా త్వరగా బయటపడతాననీ, ఎవరైనా సరే దీన్ని ప్రాక్టీస్ చేయాలని సలహా ఇస్తున్నారు మిసెస్ రణ్‌బీర్ కపూర్ గతంతో పోలిస్తే ఇప్పుడు కాస్త స్పీడు తగ్గించారు అలియా. వేగంగా వెళ్లి ఫ్లాప్‌లు తెచ్చుకోవడం కన్నా, ఆచి తూచి అడుగులు వేసి మంచి సినిమాలు చేయాలని ఇలా ప్లాన్ చేసుకున్నారా? అనే టాక్ బాలీవుడ్‌లో బాగానే వినిపిస్తోంది.



# నటి రన్యారావు శరీరంపై గాయాలు



బంగారం అక్రమ రవాణా కేసులో అరెస్టైన నటి రన్యారావు వ్యవహారం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఈ కేసుకు సంబంధించి ముమ్మర దర్యాప్తు కొనసాగుతోంది. ప్రస్తుతం రన్యా రావు డీఆర్ఐ కస్టడీలో ఉంది. డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు ఆమెను విచారిస్తున్నారు. ఈ క్రమంలో నటికి సంబంధించిన ఓ ఫొటో ప్రస్తుతం వైరల్ అవుతోంది. కళ్ళు వాచి, ముఖంపై గాయాలతో ఫొటో వైరల్‌గా మారింది. దీంతో కస్టడీలో ఆమెపై అధికారులు దాడి చేసి ఉంటారని చర్చ జరుగుతోంది. దీనిపై మహిళా సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో కర్ణాటక రాష్ట్ర మహిళా కమిషన్ శుక్రవారం నటి వైరల్ చిత్రంపై స్పందించింది. ఈ అంశంపై ఎవరైనా అధికారికంగా ఫిర్యాదు దాఖలు చేస్తే విచారణ చేపట్టనున్నట్లు పేర్కొంది. లేదంటే దర్యాప్తు నిర్వహించడానికి కమిషన్‌కు అధికారం లేదని పేర్కొంది. 'నటి ఒంటిపై గాయాల విషయంలో ఎవరైనా మాకు ఫిర్యాదు చేయాలి. లేదంటే మహిళా కమిషన్ దర్యాప్తు నిర్వహించడానికి అధికారం లేదు' అని కర్ణాటక రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నాగలక్ష్మి చౌదరి అన్నారు. అయితే, నటి ఒంటిపై గాయాల అంశంపై డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ స్పందించింది. ఆమె శరీరంపై పలుచోట్ల గాయాలున్నాయని పేర్కొంది. అయితే దుబాయ్‌కి వెళ్లడానికి చాలాకాలం ముందే తనకు ఈ గాయాలు అయ్యాయని నటి తెలిపినట్లు అధికారులు వెల్లడిరచారు. దీంతో అవసరమైన వైద్య సాయం అందించాలని జైలు అధికారులను కోర్టు ఆదేశించినట్లు చెప్పారు. రన్యా రావు దుబాయ్ నుంచి రూ.14 కోట్లకు పైగా విలువైన బంగారం స్మగ్లింగ్ చేస్తూ బెంగళూరు విమానాశ్రయంలో పట్టుబడిన విషయం తెలిసిందే. ఆమెను అరెస్ట్ చేసిన అనంతరం డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఎస్) అధికారులు లావెల్లె రోడ్‌లోని ఆమె ఇంటిలో సోదాలు నిర్వహించగా రూ.2.06 కోట్ల విలువైన బంగారు నగలు, రూ.2.67 కోట్ల నగదు పట్టుబడ్డాయి. దీంతో పట్టుబడిన మొత్తం నగదు, బంగారం విలువ 17.29 కోట్లుగా అధికారులు నిర్ధారించారు. విచారణలో భాగంగా రన్యారావు కీలక విషయాలు వెల్లడిరచింది. తాను దుబాయ్ నుంచి 17 బంగారు కడ్డీలను తీసుకుని వచ్చినట్టు ఆమె రెవెన్యూ అధికారులకు తెలిపింది. తాను దుబాయే కాక మధ్య ప్రాచ్య, యూరప్, అమెరికా, సౌదీ అరేబియా దేశాలు పర్యటించినట్టు తెలిపింది. ఈ ప్రయాణాల కారణంగా ప్రస్తుతం అలసిపోయానని, తనకు కొంత విశ్రాంతి కావాలని ఆమె కోరింది. తన తండ్రి కేఎస్ హెగ్డేష్ రియల్ ఎస్టేట్ వ్యాపారి అని, తన భర్త జతీన్ హుక్కేరి ఆర్కిటెక్ట్ అని వివరించింది. తన విచారణ అంతా సక్రమంగానే సాగుతున్నదని, ఎలాంటి ఒత్తిడి లేకుండా స్వచ్ఛందంగానే తాను ఈ ప్రకటన ఇస్తున్నానని తెలిపింది.

# నా సినిమా చూడొద్దు ..



నా 16ఏళ్ల సినీ కెరీర్‌లో 'దయ చేసి ఈ సినిమా చూడండి' అని నేనెప్పుడూ అడిగింది లేదు. కానీ, ఈ చిత్ర విషయంలో ఆ మాట అడుగుతున్నా. ఎందుకంటే ఇలాంటి మంచి సినిమాని ప్రేక్షకులెవరూ మిస్సవ్వకూడదని నా కోరిక. ఇది మీ అంచనాలను అందుకోలేదు అనిపిస్తే రెండు నెలల్లో విడుదల కానున్న నా 'హిట్ 3'ని ఎవరూ చూడొద్దు అని నాని అన్నారు. ఆయన సమర్పణలో ప్రియదర్శి ప్రధాన పాత్ర నటించిన చిత్రం 'కోర్ట్: స్టేట్ వర్సెస్ ఎ నోబడీ'. రామ్ జగదీశ్ తెరకెక్కించారు. ప్రశాంతి తిపిర్నేని నిర్మాత. హర్ష్ రోషన్, శ్రీదేవి జంటగా నటించారు. ఈ నెల 14న థియేటర్లలో విడుదల కానుంది. శుక్రవారం రాత్రి హైదరాబాద్‌లో జరిగిన ప్రీరిలీజ్ వేడుకలో ఈ చిత్ర ట్రైలర్‌ను నాని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో దర్శకులు మోహనకృష్ణ ఇంద్రగంటి, నాగ్ అశ్విన్, ప్రశాంత్ వర్మ, శ్రీకాంత్ ఓదెల, శైలేశ్ కొలను, శౌర్యువ్ తదితరులు పాల్గొన్నారు. నాని మాట్లాడుతూ.. ఈ రోజుల్లో సినిమాల్లోకి దూరిపోయి.. అందులోని పాత్రలకు ఎమోషన్‌తో కనెక్ట్ అయిపోయి.. వాటితోపాటు నవ్వి, ఏడ్చి.. ఆ చిత్ర ప్రపంచం లోకి తీసుకెళ్లే కథలు బాగా తగ్గిపోయాయి. కానీ, అలాంటి అనుభూతిని 'కోర్ట్'తో నేను పొందగలిగా. ఇప్పుడా అనుభూతిని ప్రేక్షకులని పొందాలన్నది నా తాపత్రయం. ఎందుకంటే ఇలాంటి మంచి సినిమాని తెలుగు ప్రేక్షకులెవరూ మిస్సవ్వకూడదని నా కోరిక. అందుకే ఇంతగా బతిమలాడుతున్నా. సినిమా చూశాక ప్రతి ఒక్కరూ మంచి సినిమా చూశామనే గర్వంతో బయటకు వస్తారు. ఇది మీ అంచనాల్ని అందుకోలేదు అనిపిస్తే మరో రెండు నెలల్లో విడుదల కానున్న 'హిట్ 3'ని ఎవరూ చూడొద్దు. ఇంతకంటే బలంగా నేనేమీ చెప్పలేను. ఎందుకంటే దీనికన్నా 10రెట్లు ఎక్కువగా 'హిట్ 3'పై ఖర్చు పెట్టా. ఈ నెల 14 వరకే 'ఈ సినిమా చూడమని అందరికీ చెప్తా. ఆ తర్వాత నుంచి మీరే ఆ మాట ప్రతి ఒక్కరికీ చెప్తారు'' అన్నారు.

# ఆ బాధ ఇప్పటికీ ఉంది : చిరంజీవి



నేడు మహిళ దినోత్సవం సందర్భంగా మెగా ఫ్యామిలీ అంతా ఒక్కదగ్గరే చేరింది. మెగా వుమెన్స్ పేరుతో ఒక ఇంటర్వ్యూలో విడుదల కాగా.. ఈ ఇంటర్వ్యూలో మెగాస్టార్ చిరంజీవితో పాటు అతడి అమ్మ అంజనాదేవి తమ్ముడు నాగబాబు, చెల్లెల్లు పాల్గొన్నారు. ఇందులో మెగా కుంటుంబంకి సంబంధించిన ఎన్నో విషయాలను చిరుతో పాటు అంజనాదేవి తదితరులు పంచుకున్నారు. అయితే ఈ ఇంటర్వ్యూలో చిరు మాట్లాడుతూ.. తన చెల్లి చనిపోయిన క్షణం ఇప్పటికీ గుర్తుకువస్తుందంటూ ఎమోషనల్ అయ్యాడు. అమ్మకు మేము ఐదుగురు సంతానం. అయితే మరో ముగ్గురు తోబుట్టువులు నా చిన్నతనంలోనే చనిపోయారు. నాన్న ఉద్యోగంలో బిజీగా ఉన్న సమయంలో అమ్మనే ఇంట్లో అన్ని పనులు చూసుకోవడంతో పాటు గృహిణిగా అన్ని బాధ్యతలు తన మీదే ఉండేవి. దీంతో చిన్ననాటి నుంచి తనకు సాయం చేసేవాడిని. అయితే నేను ఆరో తరగతి చదువుతున్న సమయంలో నాకు రమ అనే సోదరి ఉండేది. ఒకసారి సడన్‌గా జబ్బుపడిరది. దీంతో నేను అమ్మ కలిసి తనను ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లాం. నాన్నకి ఈ విషయం తెలియదు. ఆసుపత్రిలో ఉండగానే రమ కన్నుమూసింది. దీంతో తనను చేతుల్లో ఎత్తుకుని ఇంటికి తీసుకెళ్లాను. ఇంటి చుట్టుపక్కల ఉన్నవారు సాయం చేయడంతో రమ అంతక్రియలు పూర్తి చేశాం. అయితే ఈ విషయం నాన్నకి తర్వాత తెలిసింది. తాను వచ్చేవరకు అంతా అయిపోయింది. కానీ ఆ క్షణాలు నాకు ఇప్పటికీ కూడా గుర్తున్నాయి వాటికి తలచుకున్నప్పుడల్లా ఎమోషనల్ అవుతుంటా అంటూ చిరు చెప్పుకొచ్చాడు.

# ఏఐ టెక్నాలజీతో సాంగ్

అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానంతో నేటి మన సినిమాలు హాలీవుడ్ సినిమాలతో పోటీపడుతున్నాయి. ప్రేక్షకులు కంటెంట్‌తో పాటు తమను అబ్బురపరిచే సాంకేతిక పరిజ్ఞానం వైపు కూడా మొగ్గు చూపుతున్నారు. అందుకే మన దర్శక నిర్మాతలు ఎప్పటికప్పుడు కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని మన సినిమాల్లో వాడుతుంటారు. తాజాగా, ఇలాంటి ఓ సరికొత్త ప్రయోగం చేసింది 'టుక్ టుక్' మూవీ టీమ్. తొలిసారిగా ఇండియన్ సినిమా చరిత్రలోనే తొలిసారిగా ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ టెక్నాలజీతో ఓ పాటను చిత్రీకరించారు. ఇది ఇండియన్ సినిమాలోనే తొలిసారి. 'ఏలా అల తీపికోరే పూలతోట' అని కొనసాగే ఈపాట విజులవ్స్ ఏఐ టెక్నాలజీతో ఎంతో అందంగా, స్టనింగ్ విజువల్స్ బ్యూటీఫుల్‌గా జనరేట్ చేశారు. హర్ష రోషన్, కార్తికేయ దేవ్, స్టీవెన్ మధు,సాన్వీ మేఘన, నిఖిల్ కోదాట ముఖ్యతారలుగా రూపొందుతున్న ఈ చిత్రానికి సి.సుప్రీత్ కృష్ణ దర్శకుడు. చిత్రవాహిని, ఆర్‌వైజి సినిమాస్ పతాకంపై రాహుల్ రెడ్డి, లోక్కు శ్రీ వరుణ్, శ్రీరాముల రెడ్డి, సుప్రీత్ సి కృష్ణలు నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణానంతర పనులను జరుపుకుంటోంది. కాగా ఈ సినిమాను మార్చి 21న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నారు మేకర్స్. దర్శకుడు మాట్లాడుతూ "ఏ ఐ టెక్నాలజీతో పాటను చిత్రీకరించడం ఎంతో ఆనందంగా ఉంది. తప్పకుండా థియేటర్‌లో ఆడియన్స్ ఈ పాటను ఎంజాయ్ చేస్తారు. ఇలాంటి టెక్నాలజీని సినిమాల్లో తొలిసారిగా మా సినిమాకు వాడటం గర్వంగా ఉంది. సినిమా కూడా ఓ న్యూకా న్సెప్ట్‌లో ఉంటుంది. ఫాంటసీ తో పాటు కొన్ని మ్యాజికల్ ఎలిమెంట్స్ చిత్రంలో ఉంటాయి. అవి ఆడియన్స్‌కు థ్రిల్లనుకలిగిస్తాయి. ఓ వైవిధ్యమైన కాన్సెప్ట్‌తో, ఫ్రెష్ కంటెంట్‌తో రాబోతున్న ఈ చిత్రం అందరిని అలరిస్తుందనే నమ్మకం ఉంది"

# అంతర్రాష్ట్ర చైన్‌స్నాచర్ల అరెస్టు

**ఆదిలాబాద్, మార్చి 8 (ప్రభాత సమాచారం)**



నిజామాబాద్, నిర్మల్, ఆదిలా బాద్ జిల్లాల్లో చైన్‌స్నాచింగ్‌కు, బైక్ చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగలను అరెస్టు చేసినట్లు ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి తెలిపారు. నిజామాబాద్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. గతేడాది డిసెంబర్ 12న బోర్గాం(పి)కి చెందిన దుమాల లక్ష్మీబాయి నడుచుకుంటూ వెళ్తుండగా ఇద్దరు బైక్‌పై వచ్చి చైన్‌స్నాచింగ్‌కు పాల్పడినట్లు చెప్పారు. బాధితురాలి ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేసినట్లు తెలిపారు. నాల్గవ టౌన్ ఎస్సై శ్రీకాంత్ ఆధ్వర్యంలోని బృందం నిందితుల కోసం గాలింపు చేపట్టిందన్నారు. మహారాష్ట్రలోని ధర్మాబాద్‌కు చెందిన షేక్ ఇమాన్ అలియాస్ అ బ్బు, షేక్ అర్బాజ్ అలియాస్ మాయా నిర్మల్ జిల్లా బాసరలోని శారదానగర్లో నివసిస్తూ దొంగతనాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. నిందితులను పట్టుకొని మూడు గొలుసులు, బైకు స్వాధీనం చేసుకొని రిమాండ్కు తరలించామన్నారు. నిందితులపై నాల్గో టౌన్ పీఎస్, మాక్లూర్, నిర్మల్ జిల్లా బాసరలో చైన్‌స్నాచింగ్‌లు, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల్లో బైక్ చోరీ కేసులు నమోదైనట్లు తెలిపారు. ఇదిలా ఉండగా నాందేడ్ జిల్లాకు చెందిన మరో నిందితుడు అమన్ అలియాస్ అమన్పటేల్ పరారీలో ఉన్నట్లు ఏసీపీ చెప్పారు.

# షార్ట్ సర్క్యూట్‌తో మూడిళ్లు దగ్ధం

**ఆసిఫాబాద్, మార్చి 8 (ప్రభాత సమాచారం)**

మండలంలోని ఆడదస్నాపూర్ గ్రామంలో శుక్రవారం రాత్రి షార్ట్‌సర్క్యూట్‌తో మూడిళ్లు దగ్ధమైంది. ఇంట్లో నిత్యావసరాలు, వస్తువులు కాలి బూడిదయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి.. గ్రామానికి చెందిన ధరవత్ నాందేవ్ జమిందార్ ఇళ్లపై నుంచి విద్యుత్ వైర్లు ఉండగా రాత్రి సమయంలో గాలికి ఒకదానికి ఒకటి తగిలి మంటలు చెలరేగాయి. ఇంటి సమీపంలో గడ్డి వాముపై నిప్పు పడటంతో ఇళ్లకు అంటుకున్నాయి. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలార్పివేశారు. ఈ ప్రమాదంలో ఓ ఎద్దు మృతిచెందింది. రెండు ఎడ్లకు గాయాలయ్యాయి. సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ హైమద్ శనివారం దగ్ధమైన ఇళ్లను పరిశీలించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.



## విద్యాభివృద్ధిలో
# మహిళల పాత్ర కీలకం

**నిర్మల్, మార్చి 8 (ప్రభాత సమాచారం)**

విద్యాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని డీఈవో రామారావు అన్నారు. అంతర్జాతీ య మహిళా దినోత్సవం సందర్భంగా స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్టీయూ) జిల్లా శాఖ భవనంలో శనివారం వేడుకలు నిర్వహించారు. డీఈవో హాజరై మాట్లాడారు. తల్లిగా, చెల్లిగా, ఆలిగా, చైతన్య వంతురాలైన ఉపాధ్యాయురాలుగా మహిళలు ఎన్నో పాత్రలు పోషిస్తూ సమాజాభివృద్ధిలో, విద్యాభివృద్ధిలో కీలకంగా మారారన్నారు. మహిళలు సహనంతో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పడంలో ముందుంటారని తెలిపారు. పదో తరగతి పరీక్షలను ఎలాంటి ఒత్తిడి లేకుండా రాసే విధంగా సూచనలు ఇవ్వాలన్నారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులకు ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలకు డీఈవో జ్ఞాపికలు అందించి సత్కరించారు. వేడుకల్లో ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు భూమన్న యాదవ్, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ పాల్గొన్నారు.

# మహిళా పురోగతికి జెండర్ బడ్జెట్

ఐక్యరాజ్యసమితి 1975లో మార్చి 8ని అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా గుర్తించింది. దీంతో ప్రపంచ దేశాలు రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాలలో కొనసాగుతున్న లింగ అసమానతలను తగ్గించడం, మహిళల హక్కులను అధికారికంగా గుర్తిస్తున్నారు. ఈ 2025 మహిళా దినోత్సవ నినాదం ఏమంటే "లింగ సమానత్వ అమలును వేగవంతం చేయడం'. ఇది విద్య, ఉపాధి, మహిళల నాయకత్వంలో మహిళల పురోగతిని నడిపించే వ్యూహాలు, సాధనాలను గుర్తించడంపై దృష్టి పెడుతుంది. ఇందుకోసం జెండర్ బడ్జెట్ అనేది చాలాఅవసరం. జెండర్ బడ్జెట్ అనేది లింగ సమానత్వాన్ని, బాలికల మహిళల అభివృద్ధిని ప్రోత్సహించడానికి ఆర్థిక విధానం పరిపాలనను ఉపయోగించే బడ్జెట్ విధానం. ప్రపంచ దేశాలు ఆర్థిక రాజకీయ అభివృద్ధిలో చాలా భిన్నమైన దశలలో ఉండడంవలన మహిళల స్థితి దానికి అనుగుణంగా మారుతూ ఉంటుంది. 1970ల చివరి నాటికి ఆస్ట్రేలియాలో మహిళల ఆర్థిక సామాజిక స్థితిని మెరుగుపరచడానికి విస్తృత శ్రేణి ప్రత్యేక విధి విధానాలు అభివృద్ధి చేశారు. ఈ మహిళా విధాన యంత్రాంగాన్ని మహిళా ఉద్యమంలో "స్త్రీవాదులు" అని పిలవబడే వారు అభివృద్ధి చేశారు. ఈ స్త్రీవాదులు మహిళా విధానరంగంలో ఉపాధిని, మహిళావాద ఉనికిని సృష్టించారు". ఈ నేపథ్యంలో 1984లో ఆస్ట్రేలియాలో మొదటి లింగ బడ్జెట్ ప్రవేశ పెట్టబడింది. లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడానికి బడ్జెట్‌లు ఒక ముఖ్యమైన సాధనం అనే నమ్మకంతో లింగ సంబంధాలపై, ప్రజా బడ్జెట్ల ప్రభావంపై, మార్గదర్శక విశ్లేషణలు నిర్వహించబడ్డాయి.





డాక్టర్ పీఎస్ చారి

జెండర్ బడ్జెట్ యొక్క ముఖ్యమైన ప్రయోజనాలు చూస్తే ప్రభుత్వ వ్యయం పురుషులు మహిళలు ఇద్దరికీ సమానంగాఉండడం, విద్య, ఆరోగ్య సంరక్షణ ఉపాధి వంటి విషయాలలో అసమానతలను తగ్గించడం, వనరుల కేటాయింపు ద్వారా మహిళలకు సాధికారత, 5వ సుస్థిర అభివృద్ధి లక్ష్యం లింగ సమానత్వం, పేదరికాన్నితగ్గించడం, ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించడం, ప్రజా నిధుల పంపిణీని పారదర్శకంగా చేయడం ద్వారా ప్రభుత్వ జవాబుదారీతనాన్ని పెంచడం లాంటివి ఎన్నో ఉన్నాయి. లింగ బడ్జెట్ కూడా అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నది. ముఖ్యంగా రాజకీయ సంకల్పం లేకపోవడం, పరిమిత లింగవిభజన గణాంకాలు, మార్పుకు ప్రతిఘటన, సరిపోని సామర్థ్యంనైపుణ్యం, లింగ సమస్యల సంక్లిష్టత, లింగ అంతరాన్ని విస్మరించడం, ప్రజా అవగాహన లేకపోవడం, బడ్జెట్ పరిమితులు, స్వల్పకాలిక దృష్టి, రాజకీయ అస్థిరత, విధాన మార్పులు మొదలైనవి.

ప్రపంచంలో లింగ బడ్జెట్ ప్రభావాన్ని మనం చూసినప్పుడు, ఏ ఒక్క దేశం కూడాపూర్తి లింగ సమానత్వాన్ని సాధించలేదు. వివక్షత, వేధింపులు, లింగ ఆధారితహింస ముప్పు నుండి ఏ స్త్రీ కూడా సురక్షితంగా లేదు. ఇప్పటికి ఐస్లాండ్ (93.5%) వరుసగా 15వ సంవత్సరం ప్రపంచంలోనే అత్యంత లింగ సమాన సమాజంగా కొనసాగుతోంది. దాని తర్వాత ఫిన్లాండ్, నార్వే, న్యూజిలాండ్ స్వీడన్ టాప్ 5 ర్యాంకింగ్‌లలో ఉన్నాయి. యూరప్ లింగ అంతరంలో 75%తో ముందంజలో ఉంది, తరువాత ఉత్తర అమెరికా (74.8%) లాటిన్ అమెరికా, కరేబియన్ (74.2%) ఉన్నాయి. మధ్యప్రాచ్యం, ఉత్తర ఆఫ్రికా ప్రాంతం లింగ అంతరంలో 61.7%తో చివరిస్థానంలోఉంది. లింగ సమానత్వం స్కోరు 63.7% మాత్రమే ఉన్న 8 ప్రాంతాలలో దక్షిణ ఆసియా ప్రాంతం 7వ స్థానంలో ఉంది.

భారతదేశంలో జెండర్ బడ్జెటింగ్

భారతదేశంలో లింగ అసమానత అనేది ప్రధానంగా మహిళలకు సంబంధించిన బహుముఖ సమస్య. భారతదేశ జనాభాను మొత్తంగా పరిశీలించినప్పుడు, మహిళలు అనేక విధాలుగా ప్రతికూలతలో ఉన్నారు. భారత రాజ్యాంగం పురుషులు మహిళలకు సమాన హక్కులను కల్పించినప్పటికీ, లింగ అసమానతలు అలాగే ఉన్నాయి. లింగ సమానత్వాన్ని సాధించడానికి ఇంకా పని చేయాల్సి ఉంది. సుస్థిర అభివృద్ధి లక్ష్యం సూచిక కింద లింగ సమానత్వాన్ని ప్రోత్సహించే, అమలు చేసే పర్యవేక్షించే చట్టపరమైన అంశాలలో 77.8%, మహిళలపై హింసపై దృష్టి సారించి అమలులో ఉన్నాయి. స్త్రీలలో 23.3% మంది 18 ఏళ్లలోపు వివాహం చేసుకుంటున్నారు. ఫిబ్రవరి 2024 నాటికి, పార్లమెంటులో 14.7% స్థానాలు మాత్రమే మహిళలు కలిగి ఉన్నారు. 1549 సంవత్సరాల వయస్సు గల స్త్రీలలో 18.4% మంది గత 12 నెలల్లో సన్నిహిత భాగస్వామి ద్వారా శారీరక లైంగిక హింసకు గురయ్యారని నివేదిలున్నాయి. 2024 లింగ అంతర నివేదికలో 146 దేశాలలో భారతదేశం 129వ స్థానంలో ఉంది. భారతదేశం 2024 నాటికి లింగ అంతరం 64.1%ని తగ్గించింది.

1993లో మహిళలపై అన్ని రకాల వివక్షతలను తొలగించడంపై సమావేశం ఆమోదంతో ప్రారంభమైన భారతదేశం యొక్క లింగ సమానత్వ నిబద్ధత, 200506లో మొదటి లింగ బడ్జెట్ ప్రకటనకు దారితీసింది. 200506లో, ఆర్థిక మంత్రిత్వ శాఖ యొక్క వ్యయ విభాగం బడ్జెట్ సర్క్యులర్‌లో భాగంగా లింగ బడ్జెట్‌పై నోట్ జారీ చేసింది. 200708 సంవత్సరంలో మొదటిసారి లింగ బడ్జెట్‌ను శాసనసభకు సమర్పించిన రాష్ట్రం కర్ణాటక. భారతదేశంలో లింగ సమానత్వాన్ని సాధించడానికి లింగ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టడంలో గణనీయమైన పురోగతి సాధించిన రాష్ట్రాలు కేరళ, రాజస్థాన్, తమిళనాడు, మధ్య ప్రదేశ్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, బీహార్, తెలంగాణ. అయితే, పాలనలోని అన్నిరంగాలలో లింగ సమానత్వం ప్రధాన స్రవంతిలోకి వచ్చేలా చూసుకోవడానికి మరిన్ని రాష్ట్రాలు లింగ బడ్జెట్‌ను బలోపేతం చేయాలి. లింగ ఆధారిత బడ్జెటింగ్ అనేది బడ్జెట్ తయారీలో ప్రగతిశీల సంస్కరణలు అవసరమయ్యే ఒక విస్తృతమైన వ్యాయామం. ఇక్కడ వనరుల కేటాయింపు ఉద్దేశించిన ఫలితంతో అనుసంధానించబడాలి. ఢిల్లీ లింగ బడ్జెట్ 201112లో ₹10 బిలియన్ల నుండి 202425లో ₹71 బిలియన్లకు పెరిగింది. కేంద్ర బడ్జెట్‌లో 202526 ఆర్థిక సంవత్సరానికి లింగ బడ్జెట్ రూ.4.49 లక్షల కోట్లు. ఇది 202425 ఆర్థిక సంవత్సరంలో రూ.3.27 లక్షల కోట్లు మాత్రమే.

లింగ బడ్జెట్‌ను బలోపేతం చేయడానికి మరియు లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడంలో దానిని మరింత ప్రభావవంతంగా చేయడానికి కొన్ని కీలక చర్యలు అవసరం. రాజకీయ నిబద్ధత, నాయకత్వం, మెరుగైన వివరాల సేకరణ లింగ విభజిత గణాంకాలు, క్రమం తప్పకుండా పర్యవేక్షణ, మూల్యాంకనం, సామర్థ్య నిర్మాణం, శిక్షణ, లింగ బడ్జెటింగ్ మార్గదర్శకాలను ఏర్పాటు చేయడం, పౌర సమాజం మహిళా సంస్థలను ప్రోత్సహించడం, ప్రజా అవగాహన ప్రచారాలు, తగినంత వనరులను కేటాయించడం, లింగ సూచికల వినియోగం, జవాబుదారీతనం, పారదర్శకతను బలోపేతం చేయడం, దీర్ఘకాలిక లక్ష్యాల నిబద్ధత లింగ బడ్జెట్‌ను జాతీయ అభివృద్ధి ప్రణాళికలకు అనుసంధానించడం మొదలైనవి అవసరం. అప్పుడే మహిళల పురోగతి సాధ్యమవుతుంది.

## రోడ్డు కోసం అమరణ
# నిరాహార దీక్ష

**ముథోల్, మార్చి 8 (ప్రభాత సమాచారం)**

బైంసా మండలం ఖత్‌గాం కామోల్ గ్రామాలకు తారు రోడ్డు నిర్మించాలని మాజీ సర్పంచ్ దెగ్గురు రాజు గ్రామస్తులతో కలిసి శనివారం ఆమరణ నిరాహార దీక్షకు దిగారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... జిల్లాలో ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎన్నికైన తమకి ఇప్పటికీ మొరం రొడ్డే దిక్కయ్యిందని, జిల్లాలో గ్రామానికి ఆరు అవార్డులు వచ్చిన రోడ్డు నిర్మించడంలో ప్రభుత్వాలు చిత్తశుద్ధి చూపిస్తలేవంటూ వాపోయారు.



# లోక్ అదాలత్ విజయవంతం

## 370 కేసులకు పరిష్కారం బోథ్ జూనియర్ సివిల్ జడ్జి మౌనిక

**బోథ్, మార్చి 8 (ప్రభాత సమాచారం)**

బోథ్ నియోజకవర్గ కేంద్రంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు పరిధిలో నిర్వహించిన జాతీయ లోక్ ఆదాలత్ కార్యక్రమం విజయవంతమైంది. సుమారు 370 కేసులు పరిష్కరించినట్టు బోథ్ జూనియర్ సివిల్ జడ్జి మౌనిక తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంవత్సరాల నుండి పరిష్కారం కానీ కేసులను ఒక్క రోజులోనే రాజీ మార్గం ద్వారా పరిష్కారం చెయ్యడం ద్వారా కక్షిదారులు సమయం, డబ్బు ఆధా ఆవుతుందని అన్నారు. మొత్తం 370 బ్యాంకు ఆదాలత్ లో బోథ్ ఎస్బిఐ బ్యాంకు వారి ద్వారా 4 కేసులలో రూ.5,77,000 రికవరీ ఐనట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిపి శ్రీధర్, ఏజిపి పంద్రం శంకర్, వామన్ రావ్ దేశ్ పాండే, అంగద్ కేంద్రే సుభాష్, మోహన్ రావ్, రూపేందర్ సింగ్, హరీష్, విజయ్, జమీర్,దమ్మాపాల్, పోలీసు పాల్గొన్నారు.



## జాన్సన్ నాయన్‌ను అభినందించిన కేటీఆర్

**కడెం, మార్చి 8 (ప్రభాత సమాచారం)**

ఇటీవల ఖానాపూర్ నియోజకవర్గంలోని కడెం, దస్తూరబాద్ మండలాలకు చెందిన ఆరుగురు మలేషియాలో మగ్గుతున్న విషయాన్ని వారి కుటుంబ సభ్యుల ద్వారా తెలుసుకుని వారి విడుదల కోసం మలేషియా దేశానికి వెళ్లి బాధితులను కలుసుకుని నేనున్నానంటూ వారికి భరోసానిచ్చిన ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జీ భూక్యా జాన్సన్ నాయక్‌ను ఎక్స్ వేదికగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభినందించారు. నిత్యం ప్రజల్లో ఉంటూ కష్టాల్లో ఉన్న నియోజకవర్గ ప్రజలకు అండగా నిలుస్తున్న తీరు ప్రశంసనీయమైనదంటూ జాన్సన్ నాయక్ చేస్తున్న సేవలను కేటీఆర్ అభినందించారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**ఆదిలాబాద్, మార్చి 8 (ప్రభాత సమాచారం)**

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా సెషన్ జడ్జి ఎంవీ రమేశ్ సూచించారు. శనివారం జిల్లా కేంద్రంలోని కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి యువరాజ్, జూనియర్ సివిల్ జడ్జి అనంతలక్ష్మి జిల్లా, జడ్జి సతీమణితో పాటు మహిళా న్యాయమూర్తులు, సిబ్బందిని శాలువాలతో సన్మానించారు. పూల మొక్క బహూకరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యతోనే ఏదైనా సాధించవచ్చని, ప్రతీ ఒక్కరికి విద్య ప్రాముఖ్యతను వివరించాలని పేర్కొన్నారు. మహిళా న్యాయవాదులు వృత్తిలో నైపుణ్యం పెంచుకోవాలని సూచించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాపర్తి రవీందర్, గాయత్రి, మధురిమ, స్వప్న, ప్రత్యూష, సురేశ్, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వేతనాలు చెల్లించాలని నిరసన

**పెంచికల్‌పేట, మార్చి 8 (ప్రభాత సమాచారం)**

పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని ఎల్కపల్లి అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం పలువురు కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్‌లో బుచ్చక్క, జయ, సుగుణ, పంచాయతీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న మల్లక్క, నిర్మలకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పనిచేసిన కాలానికి వెంటనే జీతాలు మంజూరు చేయాలని కోరారు. వీరికి బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, బీజేపీ నాయకుడు హరీశ్, కాంగ్రెస్ నాయకుడు రమేశ్ మద్దతు తెలిపారు.

## నీరు లేక ఎండుతున్న పంటలు

**బోథ్, మార్చి 8 (ప్రభాత సమాచారం)**

బోథ్ నియోజకవర్గంలో వేసవికి ముందే భూగర్భ జలాలు వేగంగా అడుగంటుతుండడంతో నీరందక ఎండిపోతున్న పంటలను చూసి రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని మర్లపెల్లి గ్రామానికి చెందిన లడేవార్ రాజు బోర్ల మీద నమ్మకంతో తనకు ఉన్న నాలుగు ఎకరాలలో మక్క పంట వేశాడు. తన వ్యవసాయ పొలంలో ఉన్న బోరులో నీరు అడుగంట డంతో తను వేసిన పంటకు నీరు పెట్టలేని పరిస్థితి వచ్చింది. పంట చేతికి వస్తున్న తరుణంలో కండ్ల ముం దరే ఎండిపోతున్న పంటను చూసి రైతు కన్నీటి పర్యం తమయ్యాడు. రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. అంతేకాకుండా భూగర్భ జలాలు అడుగంటడంతో రైతులు తమ వ్యవసాయ భూములలో ఉన్న బోర్లలో నీరు రాకపోవడంతో ఎలాగైనా పంటకు నీరు అందించాలన్న ఉద్దేశంతో రైతులు నూతన బోర్ల ను వేసి నీరు పడక ఆర్థికంగా నష్టపోతున్నామని పలువురు రైతులు పేర్కొన్నారు.

# కాలిపోతున్న ట్రాన్స్‌ఫార్మర్లు ఎండుతున్న పంటలు

- కొంచవెల్లిలో తరచూ తలెత్తుతున్న సమస్య..
- పక్షం రోజుల్లో 3అమర్చినా ఫలితం శూన్యం
- తాజాగా మరొకటి ఏర్పాటు చేసిన అధికారులు
- నీరు పారక ఇప్పటికే దెబ్బతిన్న వరి..
- రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం
- శాశ్వత పరిష్కారం చూపాలని రైతుల వినతి

**దహెగాం, మార్చి 8 (ప్రభాత సమాచారం)**

మండలంలోని కొంచవెల్లిలో తరచూ ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతుండగా, పొట్టకొచ్చే దశలోనున్న పంటలు ఎండిపోతున్నాయి. పక్షం రోజుల్లో మూడు ట్రాన్స్‌ఫార్మర్లు మార్చినా ఫలితం లేకపోగా, కష్టనష్టాలకోర్చి వేసిన వరి చేతికందకుండా పోయే పరిస్థితులు దాపురించాయి. తాజాగా.. మరో ట్రాన్స్‌ఫార్మర్ అమర్చినట్లు తెలుస్తుండగా, లో వోల్టేజీ సమస్య వల్ల ఇదైనా పనిచేస్తుందా.. లేదా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

యాసంగిలో కొంచవెల్లి రైతులు బోర్లపై ఆధారపడి వరి సాగు చేశారు. కరెంట్ సరఫరాకు సంబంధించి ఎప్పటికప్పుడు మరమ్మతులు చేపట్టకపోవడంతో తరచూ సమస్యలు ఎదురవుతున్నాయి. ఈ క్రమంలో గత నెల 23న కెనాల్ ఏరియాలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ పాడైపోయింది. 'పంటలు ఎండిపోతున్నాయి.. జర పట్టించుకోండి సారూ' అంటూ రైతులు అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేసి మొరపెట్టుకోగా, ఈ నెల 3న కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను అమర్చారు. అది ఆన్ చేయగానే కాలిపోయింది. ఈ నెల7న మరో ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసి ఆన్ చేయగా, అది



కూడా కాలిపోయింది. సాంకేతిక లోపాల కారణంగా తరచూ ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతుండగా, సుమారు 40 ఎకరాల్లో వేసిన వరి చేతికందకుండా పోయే పరిస్థితి వచ్చింది. ఇప్పటికే చాలా వరకు పంట ఎండిపోగా, దిగుబడిపై ప్రభావం చూపే అవకాశమున్నది. కేసీఆర్ సర్కారులో 24 గంటల కరెంట్‌తో రంది లేకుంట పంటలు తీశామని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పుణ్యామాని బతుకులు ఆగమవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ఏఈ, లైన్ ఇన్‌స్పెక్టర్‌లను వివరణ కోరేందుకు యత్నించగా అందుబాటులోకి రాలేదు.

**ఇదైనా పనిచేసేనా..?**

కొంచవెల్లిలో తరచూ విద్యుత్ సరఫరాలో సమస్యలు తలెత్తుతున్నాయి. లో వోల్టేజీ వల్లే ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నట్లు తెలుస్తున్నది. పక్షం రోజుల్లో మూడు ట్రాన్స్‌ఫార్మర్లు మార్చినా ఫలితం లేకుండా పోయింది. తాజాగా.. శనివారం మరో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసినట్లు తెలుస్తుండగా, ఇదైనా పనిచేస్తుందో లేదోనన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సమస్య ఏంటో గుర్తించి శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని రైతులు చెబుతున్నారు.

## పోచమ్మ ఆలయంలో హోం

**బెజ్జూర్, మార్చి 8 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన పోచమ్మ ఆలయంలో శనివారం హెూ మం నిర్వహించారు. అంతకుముందు అమ్మవారి విగ్రహాన్ని భాజాభజంత్రీల మధ్య ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆది వారం అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. నాయకులు మనోహర్ గౌడ్, శ్రీవర్ధన్, చంద్రశేఖర్, భాస్కరాజు, తిరుపతి, మహేశ్, ఇస్తారి, శ్రీనివాస్ తదితరులున్నారు.

## మహిళా సంఘాల అభివృద్ధికి మరో అవకాశం




**ఆసిఫాబాద్, మార్చి 8 (ప్రభాత సమాచారం)**

మహిళా సంఘాల అభివృద్ధి కోసం ప్రభుత్వం మరో అవకాశం కల్పించిందని కలెక్టర్ వెంకటేశ్ దోత్రే తెలిపారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా సంఘాల అభివృద్ధి దిశగా హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్ శనివారం సాయంత్రం మహిళా సంఘాల అద్దె బస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా నుంచి వెళ్లిన రెండు బస్సులను జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారావుతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మహిళా దినో త్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరా మహిళాశక్తి సంబరాల్లో భాగంగా మహిళా సంఘాలను బలోపేతం చేస్తూ ప్రభుత్వం ప్రతీ మహిళా సమాఖ్యకు ఒక బస్సు చొప్పున కొనుగోలు చేసి ఆర్టీసీకి ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి జిల్లా నుంచి 100 మంది మహిళా సంఘాల సభ్యులు రెండు బస్సుల్లో వెళ్లినట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## లోక్ అదాలత్‌లతో సత్వర న్యాయం



**నిర్మల్, మార్చి 8 (ప్రభాత సమాచారం)**

లోక్ అదాలత్‌తో కేసులు త్వరగా పరిష్కారం అవుతాయని, సత్వర న్యాయం జరుగుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కర్ణకుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రధాన కోర్టులో జాతీయ లోక్ అదాలత్ శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా కర్ణకుమార్ మాట్లాడుతూ.. లోక్ అదాలత్లో కేసులు పరిష్కరించుకుంటే సమయం, డబ్బు ఆదా అవుతాయని తెలిపారు. లోక్ అదాలత్లో సివిల్ కేసులు 06, ప్రీ లిటిగేషన్, బ్యాంకు సంబంధించిన కేసులు 96, క్రిమినల్ కేసులు 1,085, సైబర్ క్రైమ్ 1,220 కేసులు పరిష్కరించినట్లు వివరించారు. కార్యక్రమంలో జడ్జీలు రాధిక, శ్రీనివాస్, భవిష్య, అధికారులు, న్యాయవాదులు పాల్గొన్నారు.



## బదిలీపై వెళ్తున్న ఎస్పీకి సన్మానం

**ఆదిలాబాద్, మార్చి 8 (ప్రభాత సమాచారం)**

కరీంనగర్ సీపీగా బదిలీపై వెళ్తున్న ఎస్పీ గౌస్ ఆలంను సనాతన హిందూ ఉత్సవ సమితి ప్రతినిధులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. అధ్యక్షుడు ప్రమోద్‌కుమార్ ఆధ్వర్యంలో ఎస్పీని సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లా ప్రజల సహకారం తనకు పూర్తిగా లభించింద ని, ఇందులో సమితి ప్రతినిధులు సూర్యకాంత్, రవీందర్, సుభాష్, నర్సింలు, కిషన్ రావు తదితరులున్నారు.

## రాజీమార్గం రాజమార్గం

**ఆదిలాబాద్, మార్చి 8 (ప్రభాత సమాచారం)**

రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించుకుని కక్షిదారులు ప్రశాంతమైన జీవనం గడపాలని జిల్లా మొదటి అదనపు జడ్జి శివరాం ప్రసాద్ అన్నారు. జిల్లా కోర్టు ప్రాంగణంలో డీఎల్ఎస్ఏ ఆధ్వర్యంలో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. రాజీ కుదుర్చుకున్న పలు కేసులను పరిష్కరించి క్షకిదారులకు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ, కక్షిదారులు ఏళ్లుగా కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృథా చేసుకోవద్దనే ఉద్దేశంతోనే లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో రాజీపడదగ్గ సివిల్, క్రిమినల్ కేసులను ఇరు వర్గాల సమ్మతితో పరిష్కరిస్తామన్నారు. కక్షిదారులపై ఎలాంటి భయం, ఒత్తిడి పెట్టబోమన్నారు. లోక్ అదాలత్లో పరిష్కారమైన కేసులపై అప్పీల్కు వెళ్లే అవకాశం కూడా ఉండదన్నారు. కార్యక్రమంలో డీఎల్ఎస్ఏ కార్యదర్శి సౌజన్య, జడ్జిలు ప్రమీళజైన్, తులసి, దుర్గారాణి, హుస్సేన్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నగేశ్, డీఎస్పీ జీవన్ రెడ్డి పాల్గొన్నారు.

**మహిళా న్యాయమూర్తులకు సన్మానం..**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని డీఎల్ఎస్ఏ ఆధ్వర్యంలో మహిళా న్యాయమూర్తులను ఘనంగా సన్మానించారు. వారి సేవలను కొనియాడారు. మహిళలను గౌరవించడం మన సంప్రదాయమని, ప్రతి ఒక్కరూ వారికి సముచిత గౌరవం ఇవ్వాలని జడ్జి శివరాం ప్రసాద్ అన్నారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు పాల్గొన్నారు.

# సత్తా చాటుతున్న మహిళా లోకం

- మహిళలు పురుషులతో సమానంగా
- రాణిస్తేనే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యం
- బాలింత మృతి బాధాకరం
- బిడ్డకు శ్రేయసకరమైన పాలిచ్చే బాధ్యత నాది
- వెడ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో
- ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు
- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్




**ఉట్నూర్, మార్చి 8 (ప్రభాత సమాచారం)**

సమస్త జగతికి మూలాధారం స్త్రీలని, మహిళలు పురుషులతో సమానంగా రాణిస్తేనే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించగలమని వెడ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు - ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శనివారం ఉట్నూరు మండలంలోని లక్కారం గ్రామ పంచాయతీ పరిధిలోని రాంజీ గోండు భవనంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని వెడ్మ ఫౌండేషన్ తరపున ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. సకల జగతికి ప్రాణం పోసే మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నారు. గల్లీ నుంచి ఢిల్లీ దాకా పురుషులతో సమానంగా మహిళలు నేటి తరంలో అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, ఒక స్త్రీ తలచుకుంటే సాధించలేనిది ఏదీ ఉండదని అన్నారు. సంస్కృతి,సాంప్రదాయాలను కాపాడే బాధ్యత ప్రతి మహిళలపై ఉందని అన్నారు. ప్రభుత్వం మహిళల సంక్షేమానికి కృషి చేస్తూ ఆర్థి కంగా అభివృద్ధి చెందే దిశగా ప్రోత్సహిస్తుందని, అన్ని రంగాలలో మహిళలకు ప్రాధాన్యత ఇస్తుందని, ఆర్థిక స్వావలంబన పొందడంలో అనేక అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. లింగ బేధం లేకుండా అబ్బాయిలను, అమ్మాయిలను ఒకేలా చూస్తూ సమాన అవకాశాలు కల్పించాలని, తద్వారా మహిళలు




ఎదగడానికి ఎక్కువ అవకాశాలు అందించడం జరుగుతుందని తెలిపారు. శుక్రవారం రాత్రి మృతి చెందిన శ్రీవిద్య పసి బిడ్డకు పాలిచ్చే బాధ్యత తాను తీసుకుంటానని తెలిపారు. ఆమె మృతి బాధాకరమని, ఇలా మధ్యంతరంగా మృతి చెందడం తనను కలిచి వేసింద న్నారు. ఆమె మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం డాక్టర్లకు, అంగన్వాడిలకు, ఆశవర్క్ లకు, వెడ్మ ఫౌండేషన్ తరపునా శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.








# కీచక ఉపాధ్యాయుడికి బుద్ధి చెప్పిన పోలీసులు

- నిర్మల్ జిల్లా నర్సాపూర్(జి) పాఠశాలలో పని చేస్తున్న టీచర్లు..
- గణిత ఉపాధ్యాయుడు మనోహర్ రెడ్డిని అరెస్టు చేసిన పోలీసులు
- పరారీలో  మరో ఉపాధ్యాయుడు మోహన్ రావు
- నిర్లక్ష్యంగా వ్యవహరించిన హెచ్ఎంతో పాటు టీచర్లు ఇద్దరిని
- సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్

**నిర్మల్, మార్చి 8 (ప్రభాత సమాచారం)**

విద్యార్థినిలతో అసభ్యంగా ప్రవర్తించిన కీచక ఉపాధ్యాయ్యుడు అరెస్టయిన ఘటన నిర్మల్ జిల్లా నర్సాపూర్(జి)లో చోటు చేసుకుంది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న గణిత ఉపాధ్యాయుడు మనోహర్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. మరో ఉపాధ్యాయుడు మోహన్ రావు పరారీలో ఉండగా.. గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. వీరిద్దరూ కలిసి కొన్ని నెలలుగా విద్యార్థినిలతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నారు. ఇష్టమ్నొచ్చినట్లు తాకుతూ.. డబుల్ మీనింగ్ డైలాగులతో చిన్నారులను భయభ్రాంతులకు గురి చేశారు. వారి వేధింపులు తాళలేక ఫిబ్రవరి 4న విద్యార్థులు తమ తల్లిదండ్రులకు చెప్పారు. దీంతో వారంతా పెద్దఎత్తున పాఠశాల వద్దకు చేరుకుని ఆందోళనకు దిగారు. ఇద్దరు టీచర్లతోనూ తీవ్ర వాగ్వాదానికి దిగారు. విషయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కిషన్ రావు దృష్టికి తీసుకెళ్లారు. అయితే హెచ్ఎం మాత్రం వారిపై చర్యలు తీసుకోలేదు. దీంతో ఆగ్రహించిన బాధితులు కలెక్టర్, డీఈవోకు ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన డీఈవో.. ఉపాధ్యాయులు మోహన్ రావు, మనోహర్ రెడ్డి విద్యార్థినిలతో తప్పుగా ప్రవర్తించారని నిర్ధారించారు. ఈ మేరకు నిర్లక్ష్యంగా వ్యవహరించిన హెచఎంతో పాటు టీచర్లు ఇద్దరిని సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు మనోహర్ రెడ్డిపై గతంలోనూ ఇలాంటి ఫిర్యాదులు అనేకం ఉన్నట్లు తెలుస్తోంది. పని చేసిన ప్రతి చోటా స్టూడెంట్స్‌తో ఇలానే ప్రవర్తించినట్లు సమాచారం. ఈ మేరకు పలువురు తల్లిదండ్రులు సైతం అతనిపై ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. కాగా, తప్పుడు పనులు చేసి ఉపాధ్యాయ వృత్తికే కళంకం తెచ్చారని పలువురు వారిపై మండిపడుతున్నారు. ఇలాంటి వారిని కఠినంగా శిక్షించాలని, మరోసారి ఇలాంటి ఘటనలకు ఎవ్వరూ పాల్పడకుండా తగిన బుద్ధి చెప్పాలని కోరుతున్నారు.

విలేకరులు
కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న
ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి
జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా
సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు,
మండలాల వారిగా విలేకరు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

# హెచ్ఎంపై అధికారుల విచారణ

**బోథ్, మార్చి 8 (ప్రభాత సమాచారం)**

మండలంలోని దన్నూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు విద్యార్థులను పట్టించుకోవడంలేదని పత్రికలలో రావడంతో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల విద్యాధికారి మహ మ్మద్ మరియు ఎస్ఐ ప్రవీణ్ కుమార్ శనివారం ఉదయం పాఠశాలకు వెళ్లి విద్యార్థుల సమస్యలు, జరిగిన సంఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అయితే విద్యార్థులు తమకు రక్షణ కావాలి అనడంతో ప్రతిరోజు ఉదయం, సాయంత్రం పోలీసులు స్కూల్ వద్దనే రక్షణగా ఉంటారని ఎస్సై ప్రవీణ్ కుమార్ విద్యార్థులకు హామీ ఇచ్చారు. జరిగిన సంఘటనపై ఎంఈఓ మహమ్మద్ మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయుడు మీద వస్తున్న ఆరోపణలపై పూర్తి నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని తెలిపారు.



# తప్పు నిర్ధారణ అయితే చర్యలు తప్పవు

**మంచిర్యాల, మార్చి 8 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలోని గిరిజన రెసిడెన్షియల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నైతం శ్రీనివాస్, పి.డి. ధనలక్ష్మిలకు సంబంధించి లైంగిక వేధింపుల కేసులో తప్పు నిర్ధారణ అయితే క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని లోకల్ కంప్లయింట్ కమిటీ సభ్యురాలు, జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి తెలిపారు. ఇట్టి కేసు పరిష్కారం కొరకు కలెక్టర్ ఆదేశాల ప్రకారం లోకల్ కంప్లయింట్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, లైంగిక వేధింపులకు సంబంధించి కమిటీ పరిధిలో ఫిర్యాదులను తీసుకొని పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. నైతం శ్రీనివాస్, ధనలక్ష్మి కి సంబంధించిన కేసులో లోకల్ కంప్లయింట్ కమిటీ ప్రతినిధులు వారు పని చేస్తున్న ప్రదేశాలలో ప్రాథమిక విచారణ చేపట్టడం జరిగిందని, విచారణలో నమోదు చేసిన వివరాలను సమగ్రంగా పరిశీలించి తుది చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

### ఎల్ ఆర్ఎస్ క్రమబద్ధీకరణ

# సందేహాల నివృత్తి

**కలెక్టరేట్‌లో హెల్ప్ డెస్క్ 8309959444**

**ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్, మార్చి 8 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్‌లో అనుమతి లేని లే అవుట్ల క్రమబద్ధీకరణ (ఎల్ ఆర్ ఎస్) దరఖాస్తులను పరిష్కరించేందుకు జిల్లాలో ప్రత్యేక చర్యలు చేపట్టేందుకు హెల్ప్ డెస్క్ (సహాయ కేంద్రాన్ని ) ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా శనివారం తెలిపారు. దరఖాస్తు దారులకు సహాయం చేసే దిశగా ఎల్ ఆర్ఎస్ దరఖాస్తుల సందేహాల నివృత్తికి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కాల్ సెంటర్ ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎల్ఆర్ ఎస్ లే అవుట్ క్రమబద్ధీకరణపై ఏమైనా సందేహాలు ఉంటే కలెక్టరేట్‌లో హెల్ప్ డెస్క్ మొబైల్ నెంబర్ 8309959444కు కృష్ణ చైతన్యకు కాల్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోవాలని కోరారు. మార్చి 31లోగా క్రమబద్ధీకరణ రుసుము చెల్లించే వారికి 25 శాతం రిబేట్ వర్తిస్తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.